పుకార్లు
శత్రువుల ద్వారా పుట్టి
అజ్ఞానుల ద్వారా పాకి
మూర్ఖుల ద్వారా
అంగీకరించబడతాయి
ఈ మూడింటిలోనూ
మనం ఉండకూడదు..!!

TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహ,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 354 | సోమవారం , జూన్ 22, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్

# యోగాతో హెల్దీ ఆంధ్ర



## బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేశ్ యోగాభ్యాసం



**రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన**

**రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన**

**ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు**

**స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం**

**అమరావతి (జనంవార్త)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారు**మిగతా 2లో...**



# శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికగా జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించిన మోదీ**

**ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక థీమ్‌తో వేడుకలు**

**210 భారతీయ రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో 2,500 యోగా ప్రదర్శనలు**

**కోల్‌కతా (జనంవార్త)**

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం (జూన్ 21, 2026) అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక 'రెడ్ రోడ్' వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సభకు స్వయంగా హాజరై, **మిగతా 2లో...**



# సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్టు ఆరోపణలు**

**సిట్ ఏర్పాటు చేసిన పోలీస్ డిపార్ట్ మెంట్**

**ఐజీ రవి ప్రకాశ్ నేతృత్వంలో దర్యాప్తునకు ప్రభుత్వ ఆదేశం**

**సస్పెండైన సీఐ నాగరాజుపై హత్య, ఆధారాల ధ్వంసం ఆరోపణలు**

**సీఎం ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు, సీఐ నాగరాజు విచారణ**

**విజయవాడ (జనంవార్త)**

విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడి కస్టడీ మృతి ఆరోపణల కేసు దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అదృశ్యం, కస్టడీ మృతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. **మిగతా 2లో...**

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్




**5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**

**హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు**

**న్యూఢిల్లీ :**

నీట్ యూజీ 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. **మిగతా 2లో...**

# రేవంత్ ఢిల్లీ టూర్

**పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు**

**పార్టీ అగ్రనేతలనూ కలిసే అవకాశం**



**న్యూఢిల్లీ(జనంవార్త)**

తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, పలు కీలక ప్రాజెక్ట్ అనుమతులే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నారు. శనివారం ముంబయిలో జరిగిన ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా సాయంత్రం ఏడు గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. నేడు, రేపు(22, 23 తేదిల్లో) సీఎం ఢిల్లీలోనే ఉండనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం **మిగతా 2లో...**

# తమిళనాడులో ఘోరం

**సీఫుడ్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ -ఏడుగురు మహిళల మృతి,**

**తొమ్మిదిమంది పరిస్థితి విషమం**

**విచారణకు సీఎం విజయ్ ఆదేశం**




**చెన్నై (జనంవార్త)**

తమిళనాడులోని సీఫుడ్ ఫ్యాక్టరీలో ఘోరం జరిగింది. తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలో ఉన్న ఒక ప్రయి వేట్ సీఫుడ్ ఎగుమతి యూనిట్‌లో ఆదివారం అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు మహిళలు ప్రాణాలు**మిగతా 2లో...**



# చర్చలు షురూ

**స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఇరాన్, పాక్, ఖతార్ నేతలు తుది శాంతి ఒప్పందం కోసం కసరత్తు**

**ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృతంగా ఉన్న కీలక అంశాలపై నిర్ణయం**

**న్యూఢిల్లీ(జనంవార్త)**

మధ్యప్రాచ్యంలో యుద్ధానికి శాశ్వతంగా ముగింపు పలికేందుకు ఉద్దేశించిన తుది ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరాన్, అమెరికా ప్రతినిధులు ఆదివారం స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించారు. ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృ తంగా ఉన్న కీలక అంశాలపై ఈ సందర్భంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. **మిగతా 2లో...**

# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**ప్రభుత్వ విజయాలను, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడమే లక్ష్యం**

**గతంలో విడుదల చేసిన 7 శ్వేతపత్రాల తరహాలోనే ఈ నివేదికల రూపకల్పన**

**రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఎలా నడిపించామో స్పష్టం చేయాలని సూచన**

**అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రులకు దిశానిర్దేశం**

**అమరావతి (జనంవార్త)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, ఈ రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేసేందుకు 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను, మంత్రులను ఆదేశించారు.



గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి పథంలోకి నడిపించారో ఈ నివేదికల ద్వారా ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. **మిగతా 2లో...**

# తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**హైదరాబాద్ (జనంవార్త)**

రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ఒక మాఫియా రాజ్యం నడుస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందినంత దోచుకో.. దొరికిన కాడికి దాచుకో అనే స్కీము నడుస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దండుపాళ్యం బ్యాచ్‌కి రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రీగా ఉన్నారని, అందుకే అటు రేవంత్ రెడ్డితో పాటు ప్రతి ఒక్క మంత్రి కాంగ్రెస్ నాయకులు అందిన కాడికి దోచుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు గుండాయిజాన్ని

**మిగతా 2లో...**



TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# యోగాతో హెల్దీ ఆంధ్ర

**మొదటిపేజీ తరువాయి**

ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ (సుఖీభవ ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర–2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంస్కృతిని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తామన్నారు.

## తమిళనాడులో ఘోరం

**మొదటిపేజీ తరువాయి**

కోల్పోయారు. మరో తొమ్మిదిమంది పరిస్థితి విషమంగా ఉంది. 40 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం పెరియపాళయం సమీపంలోని కన్నిగైపైర్ వద్ద ఉన్న 'సెయింట్ పీటర్స్ పాల్ సీఫుడ్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్'లో ఈ లీకేజీ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో అత్యధికులు మహిళలే. అసోం, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన సుమారు 120 మంది వలస కార్మికులు ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచి అమ్మోనియా లీక్ మొదలై, వేగంగా ప్రాంగణంలోని నివాస ప్రాంతానికి వ్యాపించింది. వారాంతపు సెలవు కావడంతో తమ గదుల్లోనే ఉన్న చాలా మంది కార్మికులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడగా, కొందరికి నోరు, ముక్కు నుంచి రక్తం కారడం వంటి సమస్యలు తలెత్తాయి.



## రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, విద్యుత్, శాంతిభద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ వంటి అంశాలపై వాస్తవ పరిస్థితులను ఆ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచారు.

ఇప్పుడు ఆ శ్వేతపత్రాలకు కొనసాగింపుగా ఈ 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' ఉండాలని సీఎం సూచించారు. వివిధ శాఖల్లో వచ్చిన మార్పులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలను సమగ్రంగా ఇందులో పొందుపరచాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అసత్య ప్రచారాలను (ఫేక్ న్యూస్) తిప్పికొట్టేందుకు, వాస్తవాలను ప్రజల ముందు ఉంచి రాష్ట్రాన్ని ఎలా గాడిన పెట్టారో స్పష్టంగా తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నివేదికల ద్వారా రెండేళ్ల ప్రభుత్వ పనితీరును ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ పరీక్షను మరోసారి నిర్వహించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్ష జరిగింది. అయితే వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్టీఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్టీఏ అధికారులు తెలిపారు. అలాగే 51,311 జామర్‌లను అందుబాటులో ఉంచినట్టు కూడా చెప్పారు. పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని మోహరించారు. దేశ రాజధానితో సహా అనేక రాష్ట్రాల్లో, పరీక్షా కేంద్రాల వెలుపల వేచి ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం ఉచిత తాగునీరు, అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్టీఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. "పరీక్షను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం" అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. తమ సమస్యలను వారు మంత్రికి తెలియచేశారు.

# సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి**

శాంతిభద్రతల విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఎం. రవి ప్రకాశ్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.

ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సభ్యులుగా ఉంటారని, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక, ఫోరెన్సిక్ సహకారాన్ని పోలీస్ శాఖలోని వివిధ విభాగాల నుంచి తీసుకునేందుకు సిట్‌కు పూర్తి అధికారాలు కల్పించారు.

ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ సస్పెండెడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అక్రమ నిర్బంధం, హత్య, సాక్ష్యాల ధ్వంసం వంటి ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేయనుంది. మృతుడు సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 19న సీఐ నాగరాజుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 127(4), 127(6), 103(1), 238 కింద కేసు నమోదు చేశారు. సింగ్ నగర్‌లోని ఆయన నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం నాగరాజును అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

### అసలేం జరిగింది?

విచారణ పేరుతో మే 9న తన కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతను తిరిగి రాలేదని తల్లి విజయలక్ష్మి ఆరోపిస్తున్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి, కొట్టి చంపేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, జూన్ 15న సాయి కృష్ణను కోర్టులో హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు విఫలం కావడంతో గడువును జూన్ 29కి పొడిగించింది.

ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 17న సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించడమే కాకుండా సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు బృందాలు ఇప్పటికే విజయలక్ష్మి, ఇతరుల వాంగ్మూలాలను నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీని, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాయి. సాయికృష్ణను చంపి దహనం చేశారని తల్లి ఆరోపించిన నేపథ్యంలో కృష్ణలంకలోని శ్మశానవాటికలో మే 23 నుంచి 26 మధ్య దహనం చేసిన అనాథ శవాల రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మే 1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని, సాయి కృష్ణ, అతని తల్లి మొబైల్ ఫోన్ల కాల్ డేటా రికార్డులను భద్రపరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది.

## తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ కనుసన్నల్లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో 180 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రైవేట్ వారికి రాసిచ్చిన విషయాన్ని కెటిఆర్ గుర్తుచేశారు

స్వయంగా ముఖ్యమంత్రే ప్రతి ఒక్కరినీ బెదిరిస్తూ మంత్రులు పారిశ్రామికవేత్తల తలలకు తుపాకులు పెడుతూ డబ్బులు ఇస్తారా చస్తారా అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో ఒక్క ఇల్లు కూడా కట్టని కాంగ్రెస్ పార్టీ వేలాది ఇండ్లను కూల్చేందుకు మాత్రం సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఉన్న సిటీని వదిలిపెట్టి సిఎం తాను కబ్జా చేసిన వేలాది ఎకరాలను కాపాడుకోవడం కోసమే ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తన భూములు చూసుకోవడానికే ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి అప్పుడప్పుడు వెళ్లి వస్తున్నారని ఆరోపించారు. రాజేంద్రనగర్ స్థానిక ఎంఎల్ఎ అభివృద్ధి పేరుతో పార్టీ మారారని.. కానీ, ఈ రెండున్నర సంవత్సరాలలో చేసిన ఒక్క అభివృద్ధి పని అయినా చెప్పగలరా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎంతమంది పెద్ద నేతలు పోయినా గులాబీ సైన్యం బలంగా అలాగే ఉన్నదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ని తిరిగి ముఖ్యమంత్రిగా తీసుకువచ్చి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెటిఆర్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు.

# రేవంత్ ఢిల్లీ టూర్

**మొదటిపేజీ తరువాయి**

వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగాడ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ఇతర మంత్రుల అపాయింట్మెంట్ కోరినట్టు సమాచారం. రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ

ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాత్ సింగ్‌తో సీఎం భేటీ కానున్నట్టు తెలిసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్ట్ అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడానికి కావాల్సిన 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' కోసం 83 ఎకరాల భూము లు ఇవ్వడానికి రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధి లోని రూ. 533 కోట్ల విలువైన భూములు బదలాయింపునకు ఆమోదం తెలిపిం ది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సీఎం కృతజ్ఞతలు తెలపనున్నారు. అలాగే సికింద్రాబాద్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు కంటోన్మెంట్ భూముల అప్పగింత, సైనిక్ స్కూల్, ఇతర రక్షణ భూముల బదలాయింపు అంశాలపై మరోసారి విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం.

రైతు సమస్యలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చలు

అభివృద్ధితో పాటు రైతులు ఎదుర్కొంటోన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం ఉత్పత్తి, బకాయిల విడుదల అంశంపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్టు సమాచారం. గత పర్యటనలో భాగంగా పారాబాయిల్డ్ బియ్యాన్ని సేకరించాలని సీఎం కోరారు. అలాగే ఈసారి భారీ దిగుబడి నేపథ్యంలో అంచనాకు మించిన సేకరణ, రాష్ట్రం లో బియ్యం సేకరణలో కలుగుతోన్న ఇబ్బందులపై చర్చించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ (ఎఫ్ఆర్‌కే) పంపిణీని పునరుద్ధరించాలని కోరనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

### రైల్వే మంత్రితో భేటీ..

వీటితో పాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశ విస్తరణ, దానికి సంబంధించిన నిధుల సమీకరణపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. మెట్రో ప్రాజెక్టు కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం పొందే అంశంపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అపాయింట్మెంట్ కోరినట్టు తెలిసింది. ఈ భేటీలోడ మెట్రో రైల్ ప్రాజెక్ట్ పురోగతికి సహకరించాలని కోరనున్నారు. అయితేడ కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 22 లేదా 23వ తేదీల్లో ఢిల్లీలో ఉంటాననీ.. రైల్వే మంత్రితో సమయం ఖరారు చేయిస్తే, ఇద్దరం కలిసి వెళ్లి తెలంగాణకు అత్యంత కీలకమైన ఈ అంశాలపై చర్చిద్దామని లేఖలో స్పష్టం చేశారు. మెట్రో రైల్ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కోరుతూ ఈ నెల 18నే అన్ని వివరాలతో కూడిన లేఖను పంపినట్టు సీఎం గుర్తుచేశారు. కాగాడ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఒప్పంద పత్రాలు, అనుబంధ డాక్యుమెంట్లు, వాస్తవ రికార్డులతో ఢిల్లీలో ఉండాలని సీఎం అధికారులను ఆదేశించినట్టు సమాచారం. అలాగే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అపాయింట్‌మెంట్‌ను సీఎంఓ కోరినట్టు తెలిసింది. జహీరాబాద్ ఇండస్ట్రీయల్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్, హైదరాబాద్‌విజయవాడ పారిశ్రామిక కారిడార్, ఇతర అంశాలపై చర్చించనున్నట్టు సమాచారం. వీరితో పాటు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర మంత్రుల సమయం కోరినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

## శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు. రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. "మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలి" అని పిలుపునిచ్చారు. కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా 'దౌడ్ సే ధ్యాన్' (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు. భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి

# చర్చలు షురూ

**మొదటిపేజీ తరువాయి**

చర్చలలో పాల్గొనేందుకు అమెరికా ఉపాధ్యక్షు డు జేడీ వాన్స్ ఇప్పటికే స్విట్జర్లాండ్ చేరుకున్నారు. తెల్లవారుజామున ఎమ్మెన్ వైమానిక స్థావరంలో సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి దిగిన ఆయన సాయుధ గార్డులు పహారా కాస్తున్న అనేక చెక్ పాయింట్లు, పచ్చని కొండలను దాటుకుంటూ ఓ ఇరుకైన రహదారి మీదుగా రిసార్టుకు చేరుకున్నారు. బర్జెన్‌స్టాక్ పట్టణం లోని విలాసవంత మైన హోటల్ కాంప్లెక్స్‌లో చర్చలు జరుగుతున్నా యి. వాన్స్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ కూడా చర్చలలో భాగస్వాములవుతున్నారు. తొలి విడత చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి అశిమ్ మునీర్ కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. 'ఇస్లామా బాద్ ఎంఓయూ' అమలుపై జరిగే ఉన్నత స్థాయి చర్చలలో వీరు కూడా పాల్గొంటారని పాక్ ప్రధాని కార్యాలయం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపింది. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ బిన్ జాసిమ్ అల్ థానీ కూడా చర్చలలో పాల్గొనే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. చర్చలలో ఇరాన్ బృందానికి పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వం వహిస్తుండగా సీనియర్ సెక్యూరిటీ, సెంట్రల్ బ్యాంక్, చమురు అధికారులు సభ్యులుగా ఉన్నారు.

**ఎంఓయూలోని మరిన్ని విషయాలను బయటపెట్టిన పెజెష్కియాన్**

అమెరికాతో కుదుర్చుకున్న ఎంఓయూలో ఉన్న మరికొన్ని అంశాలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ బయటపెట్టా రు. ఆయన అందించిన వివరాల ప్రకారం స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులలో ఆరు బిలియన్ డాలర్లు ఖతార్ వద్ద ఉన్నాయి. ఎంఓయూ ప్రకారం ఇప్పుడు అవి ఇరాన్ కు తిరిగి వస్తాయి. 'ఎంఓయూలో నిబంధనలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. చర్చలు, సంప్రదింపులలో మేము సాధించినవి త్వరలోనే తెలుస్తాయి' అని పెజెష్కియాన్‌ను ఉటంకిస్తూ తస్నీమ్ వార్తా సంస్థ తెలియజేసింది. గతంలో అమెరికా వేటినైతే నిషేధించిందో ఇప్పుడు వాటినే ఇరాన్ ప్రజల హక్కు లుగా ప్రకటించిందని ఆయన చెప్పారు. స్విట్జర్లాండ్ చర్చలపై అసంతృప్తి వ్యక్తం చేసే వ్యక్తి ఎవరైనా ఉంటే ఆయన ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూయేనని వ్యాఖ్యానించారు. 'మా వద్ద అణుబాంబు ఉండకూడదన్నది అమెరికా ప్రధాన ఉద్దేశం. మాకు అణుబాంబు వద్దని అమరుడైన మా సుప్రీం నేత పదే పదే చెప్పారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా చెప్పాలని అమెరికా అడిగింది. మేము అలాగే రాసి ఇచ్చాం' అని అన్నారు. కాగా ఎంఓయూలోని 14 పాయింట్లలో మొదటి దానినే అమెరికా అమలు చేయలేకపోతోందని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ సలహాదారు మహమ్మద్ మఖ్బర్ ఎద్దేవా చేశారు. లెబనాన్‌లో దాడులు సహా అన్ని రకాల సైనిక చర్యలు ఆగిపోతాయని ఎంఓయూలో అమెరికా హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఒప్పందం కేవలం కాగితాలకే పరిమితమైనంత కాలం మధ్యప్రాచ్య చమురు సరఫరాలు నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఎంఓయూలో ఇచ్చిన హామీల అమలుకు పట్టుబడతామని ఇస్మాయిల్ బాఘై చెప్పారు.

**హోర్ముజ్‌పై భిన్న వాదనలు**

తుది విడత చర్చలు జరిపేందుకు వీలుగా కాల్పుల విరమణను ఇరాన్, అమెరికా దేశాలు మరో 60 రోజులు పొడిగించిన విషయం తెలిసిందే. లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ హోర్ముజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇప్పటికే ప్రకటించింది. అయితే హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయని, శనివారం యాభై ఐదు నౌకలు హోర్ముజ్ మీదుగా ప్రయాణించాయని అమెరికా సెంట్రల్ కమాండ్ చెప్పింది. ఈ నౌకలలో 17 మిలియన్ బ్యారల్స్ చమురు అంతర్జాతీయ మార్కెట్లకు రవాణా అవుతోంది.

**లెబనాన్‌లో కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు**

ఓ వైపు ఇరాన్, అమెరికా, పాకిస్తాన్, ఖతార్ నేతలు స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించగా మరోవైపు దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సేనలు బాంబు దాడులు కొనసాగించాయి. ఇజ్రాయిల్ వైపు నుంచి అనేక డ్రోన్లు లెబనాన్‌లోని లక్ష్యాల వైపు దూసుకొచ్చాయి. ఇజ్రాయిల్ దాడుల కారణంగా గత రెండు రోజులలో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడులలో 16 మంది చనిపోగా 12 మంది గాయపడ్డారు. టైర్ జిల్లాలోని బరిష్ గ్రామంపై జరిగిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. అలాగే పశ్చిమ బెక్కా వ్యాలీలోని సొహ్మార్‌లో ఓ ఇంటిపై జరిగిన దాడిలో అందులో నివసిస్తున్న నలుగురు మరణించగా ఒకరు గాయపడ్డారు. సిడన్ జిల్లాలోని ఖానారిట్‌పై జరిగిన దాడిలో ఏడుగురు చనిపోగా 13 మంది గాయపడ్డారు. శుక్రవారం వివిధ ప్రాంతాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడులలో 83 మంది మరణించగా 141 మంది గాయపడ్డారని లెబనాన్ ప్రజారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**డీల్ కుదరకపోతే హోర్ముజ్‌లో సుంకాలు విధిస్తాం : ట్రంప్**

అరవై రోజుల కాల్పుల విరమణ గడువు ముగిసే లోగా ఇరాన్‌తో తుది ఒప్పందం జరగకపోతే హోర్ముజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై టోల్స్ (సుంకాలు) విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. 'కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం సుంకాలు ఉండవు. వాటిని విధించేది మేమే. మేము ఆ పని చేసే వరకూ అవి ఉండవు. ఒప్పందం కుదరని పక్షంలో మాత్రం మధ్యప్రాచ్య దేశాలకు అందించిన సేవల నిమిత్తంగత, ప్రస్తుత, భవిష్యత్ ఖర్చుల భర్తీ కోసంఅమెరికా స్వయంగా సుంకాలు విధిస్తుంది' అని ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో తెలిపారు.

**చర్చల ఎజెండాపై ఇరాన్ ఏమంది?**

ఇజ్రాయిల్–హిజ్బుల్లా మధ్య లెబనాన్‌లో జరుగుతున్న ఘర్షణలు ఈ చర్చల ఎజెండాలో అగ్ర స్థానంలో ఉంటాయని ఇరాన్ తెలియజేసింది. ఇచ్చిన హామీలన్నింటినీ ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉల్లంఘిస్తూనే ఉన్నదని, కాబట్టి చర్చలలో అదే ప్రధానాంశం అవుతుందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై చెప్పారు. స్తంభింపజేసిన ఆస్తులను ఇరాన్ కు అందుబాటులోకి తేవడం, ఇరాన్ చమురు అమ్మకాలకు అవసరమైన లైసెన్సులు జారీ చేయడం కూడా చర్చల ఎజెండాలో ఉన్నాయని వివరించారు. కాగా కాల్పుల విరమణ కొనసాగుతుందన్న నమ్మకం ఉన్నదని స్విట్జర్లాండ్ బయలుదేరి వెళ్లడానికి ముందు వాన్స్ చెప్పారు. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేసిందని చెప్పడానికి ఆధారాలేవీ లేవని ఆయన అన్నారు

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# 2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు ప్రస్తుతం 1.29 కోట్లకు పరిమితం

హైదరాబాద్:ఒకప్పుడు హైదరాబాద్ మహా నగరంలో ప్రజా రవాణా అంటే మొదట గుర్తుకువచ్చేది ఎంఎంటీఎస్? రైళ్లు. అవి లోకల్?గా నడుస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందించేవి. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్?కు వచ్చిన వారికి ఇవి లోకల్?గా వెళ్లేందుకు ఎంతో సహాయపడేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి ప్రజా రవాణాలో కీలక పాత్ర పోషిస్తూ వెన్నెముకగా నిలిచేవి. కానీ ఇప్పుడు వాటి ఆదరణ ఊహించనంత స్థాయిలో తగ్గింది. ఇలా ఎందుకు జరిగింది? దానికి గల కారణాలు ఏంటి? పునర్? వైభవానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటనే విషయాల్ని ఇప్పుడు తెలుసుకుందాం.2018-19లో 5.32 కోట్ల ప్రయాణికులు : ఈ లోకల్ రైళ్లు ఏటికేడాది రవాణా మార్గానికి దూరమవుతున్నాయి. 2018-19 మధ్యలో ఈ రైళ్లలో 5.32 కోట్ల మంది ప్రయాణించేవారు. ఆ సంఖ్య 2024-25కి 1.29 కోట్లకు పరిమితమైంది. ఈ ఆరేళ్లలో తేడాను గమనిస్తే దాదాపు 76 శాతం ప్రయాణికులకు ఎంఎంటీఎస్ దూరమయ్యింది.ప్రధాన కారణాలు ఇవి : ఏ ప్రయాణికుడైనా సమయం చూసుకుని స్టేషన్?కు వస్తాడు. అనుకున్న టైంకి రైలు వస్తే



అతని గమ్యానికి కూడా అనుకున్న సమయానికి చేరుకుంటాడు. కానీ రైలు సమయానికి రాకుండా ఆలస్యమైతే ప్రస్తుతం ఎంఎంటీఎస్ రైల్వే సేవల్లో కూడా సమయపాలన లోపతే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ రైళ్లకు సంబంధించి టైం టేబుల్ ఉంది. అయినా రైలు స్టేషన్‌కు ఎప్పుడు వస్తుందని చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే ఈ రైల్వే స్టేషన్ల నుంచి సిటీ బస్సులు నడవవు. దాంతో స్టేషన్ దిగిన వెంటనే ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేనందున ఈ రైళ్లపై ప్రయాణికులు ఆసక్తి చూపటం లేదు.సరైన ట్రాక్?లు లేకపోవటం : ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు లేకపో వటం మరొక కారణం. మెయిల్, సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ సరకు రవాణా రైళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఆ ట్రాక్?లపై వాటినే పంపిస్తున్నారు. దీంతో ఎంఎంటీఎస్ రైళ్లు తరచూ స్టేషన్లలోనే నిలిచిపోతున్నాయి. కొన్నిసార్లు 15-20 నిమిషాల పాటు సిగ్నల్? కోసం వేచి చూడాల్సి వస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. దీనివల్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.భద్రత భయం, సౌకర్యాల కొరత : కొన్ని రైళ్లలో పోకిరీల సంచారం అధికంగా ఉంటుంది. దీనివల్ల మహిళా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో తగిన భద్రతా సిబ్బంది లేకపోవటం ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఎంఎంటీఎస్?కు పోటీగా సిటీలో మెట్రో సేవలు ప్రారంభమయ్యాయి. మెట్రో రైళ్లలో ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఇవి కూడా ఎంఎంటీఎస్? రైళ్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇక కొవిడ్? సమయంలో వీటి సేవలను నిలిపివేయటంతో ప్రజలు ఇతర రవాణా మార్గాలను ఎంచుకున్నారు. ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తే టికెట్ల ద్వారా ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని తాము చెల్లిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో లేఖ రాయగా, రైల్వే బోర్డు బదులిచ్చింది. ఎంఎంటీఎస్? రైళ్ల నిర్వహణ ఖర్చుతో పోలిస్తే వస్తున్న ఆదాయం చాలా తక్కువని, అలాంటి ఉచిత సేవలు అందించలేమని పేర్కొంది.పునర్ వైభవానికి చేయాల్సినవి ఇవే :ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రత్యేక ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి. రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలి. సమయపాలన పాటించాలి.ఏసీ కోచ్‌లు ప్రవేశపెట్టాలి. మహిళల భద్రత కోసం ఆర్‌పీఎఫ్, జీఆర్పీని కాపలాగా ఏర్పాటు చేయాలి. రియల్ టైమ్ ట్రైన్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకురావాలి.మెట్రో, టీఎస్ఆర్టీసీతో మెరుగైన అనుసంధానం కల్పించాలి.గతంలో సగటున రోజుకు 121 ఎంఎంటీఎస్ రైళ్లు తిరిగేవి. ప్రస్తుతం ఆ సంఖ్య 80-88 మాత్రమే ఉంది. రైళ్ల సంఖ్యనూ గణనీయంగా పెంచాలి.

# యోగా చేయడం మహాభాగ్యం



## మామిడి జంగారెడ్డి

నాగారం,జూన్ 21(జనంవార్త)
యోగ అనేది తనువును, మనసును,ఆత్మను ఏకం చేసే గొప్ప సాధనమని బిజెపి నాగారం డివిజన్ జనరల్ సెక్రెటరీ మామిడి జంగారెడ్డి అన్నారు.ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మామిడి జంగారెడ్డి యోగ ప్రదర్శనలో పాల్గొని వివిధ రకాల భంగిమలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మీ చేతిలోనే..యోగ చేయడం మహాభాగ్యం అని అన్నారు.క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. అనంతరం ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# యోగా జీవితంలో భాగస్వామ్యం కావాలి.



సిద్దిపేట, జూన్ 21: మన జీవితంలో యోగా ఒక భాగస్వామ్యం కావాలని ప్రజలకు మెదక్ లోక్‌సభ సభ్యుడు, ఎంపీ ఎం.రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని క్రికెట్ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలనం చేసి యోగాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతితోపాటు పట్టణ ప్రజలు, వాకర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రజలందరికీ 12వ అంతర్జాతీయ యోగా శుభాకాంక్షలు తెలిపారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా ప్రతిరోజు యోగా చేయాలని ప్రజలకు స్పష్టం చేశారు. 75 సంవత్సరాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఇంత ఆరోగ్యంగా ఉన్నారంటూ అందుకు యోగానే కారణమని ఆయన వివరించారు. భారతదేశంలో అతి ప్రాచీనమైన విద్య యోగా అని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. స్వచ్ఛమైన ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరి యోగా చేయాలని సూచించారు. ప్రజల జీవన విధానం మారిందని.. అందుకే ప్రతి ఒక్కరు యోగా చేయాలని ప్రజలకు కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

# రాహుల్‌ను కలవాలి.. రేవంత్ ద్వారా అపాయింట్‌మెంట్ కోరిన రాంచందర్ రావు

హైదరాబాద్, జూన్ 21 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి . బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు (ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై వినతిపత్రం సమర్పించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం స్పందించడంలో, అపాయింట్‌మెంట్ కల్పించడంలో విఫలమైతే, అది కాంగ్రెస్ తెలంగాణకు, ఇక్కడి ప్రజలకు చేసిన తీవ్ర ద్రోహమని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు, గ్యారంటీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతున్నప్పటికీ మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, వ్యవసాయ కార్మికులు, పేద కుటుంబాలకు ఇచ్చిన పలు



కీలక హామీలని ఇంకా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు.పేద కుటుంబాలకు నిరాశే.. మహిళలు నెలకు రూ.2,500 అందుతుందని ఆశించిన ఆర్థిక సహాయం కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. అలాగే రైతుభరోసా కింద ఎకరాకు రూ.15,000 వస్తుందని అన్నదాతలు ఇంకా వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూడా నిరాశే ఎదురవుతోందని తెలిపారు. విద్యార్థులు, యువత పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, విద్యాభరోసా పథకం కింద ఇస్తామన్న రూ.5 లక్షల సహాయం ఇంకా ఎందుకు కార్యరూపం దాల్చలేదని నిలదీశారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ పదేపదే నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి కోసం ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు.వీలైనంత త్వరగా ఇప్పించాలి..అంతేకాకుండా, వృద్ధులు నెలకు రూ.4,000 పెన్షన్ కోసం ఇంకా వేచి చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక సహాయాన్ని పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, అది ఇప్పటికీ అమల్లోకి ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు కూడా తమకు ఇస్తామన్న ఉచిత స్కూటర్ల కోసం ఇంకా వేచి చూస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరాశ పెరుగుతోందని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆందోళనలను, సమస్యలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు వీలైనంత త్వరగా తనకు అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు రాంచందర్ రావు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందే.. తెలంగాణలో 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు తొలగింపు

హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలుకావడానికి ముందే ఓట్ల తొలగింపు ప్రారంభమైనట్లు సమాచారం. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.38 కోట్లు కాగా.. ఇప్పటికే 5 లక్షల నకిలీ ఓటర్లను తొలగించినట్లు సమాచారం. దేశంలోని ఒకరికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు నమోదును అడ్డుకోడానికి ఎన్నికల కమిషన్ రూపొందించిన 'డెమొగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్ గుర్తించి తొలగిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలోని డూప్లికేట్ ఓట్లను ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించి తొలగించినట్లు భోగట్టా. అదే విధంగా ఈ జాబితాలో రెండు చోట్ల ఓటు వేసిన వారు కూడా ఉన్నట్లు తెలిసింది.రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైతే దాదాపు 30 లక్షల మంది ఓటర్లపై ప్రభావం చూపునుందని సమాచారం. ప్రస్తుత ఓటర్లను 2002 నాటి జాబితాతో ర్యాండమ్ మ్యాపింగ్ చేయగా




సుమారు 30 లక్షల ఓట్లు వివిధ కారణాలతో తొలగింపునకు గురయయే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారని తెలిసింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ సంఖ్య 15 లక్షల వరకు ఉంటుందని సమాచారం. అధికారులు చేపట్టిన మ్యాపింగ్‌లో గ్రేటర్ పరిధిలో చాలా మంది స్థానికంగా లేకపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ ఓట్లు ఉండడం వంటి అంశాలను గుర్తించారు.ఇప్పటి వరకూ 70 శాతం మ్యాపింగ్ పూర్తయిందని అధికారులు తెలిపారు. మొత్తం 3.38 కోట్ల మంది ఓట్లలో 2.38 కోట్ల మందిని మ్యాపింగ్ చేపట్టారు. వీటిలో 89 లక్షల ఓటర్లలో 11 రకాల లోపాలను అధికారులు గుర్తించారు. ఎన్యూమరేషన్ పేపర్లు పూర్తిచేసిన తర్వాత వాటిని పరిశీలించి నోటీసులు ఇస్తారు. అవసరమైన ధ్రువపత్రాలను సమర్పిస్తే జాబితాలో పేర్లు కొనసాగుతాయి. లేకుంటే వారి ఓట్లను తొలగిస్తారు.ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి శనివారం నాడు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ( ఎస్ఐఆర్ ) జూన్ 25న ప్రారంభమవుతుందని, ఆ రోజున ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు చేసే దశలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఫారాలను పంపిణీ చేస్తారని ప్రకటించారు. ఓటరు నమోదు ఫారాలన్నీ జూలై 25లోగా తప్పనిసరిగా సమర్పించాలని, ఈ గడువును పొడిగించబోమని ఆయన స్పష్టం చేశారు. "అర్హులైన ఏ పౌరుడూ తిరస్కరణకు గురికాకూడదు.. అనర్హులైన ఏ ఓటరు కూడా ఉండకూడదు. ఈ నెల రోజుల నమోదు ప్రక్రియ చాలా కీలకమైంది.. ఎందుకంటే తమ ఫారాలను సరిగ్గా తిరిగి పంపిన వారి పేర్లు మాత్రమే ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉంటాయి" అని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు రూ.45.21 కోట్ల రిఫండ్:

హైదరాబాద్, జూన్ 21: రాష్ట్రంలో సైబర్ నేరాల బాధితులకు ఇప్పటి వరకు రూ.45.21 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదివారం వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు ఈ నగదు మొత్తాన్ని రిఫండ్ చేసినట్లు వివరించింది. సైబర్ నేరాల ఫిర్యాదుల ఆధారంగా 6,303 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు పేర్కొంది. ఫ్రీజ్ చేసిన ఈ మొత్తం విలువ రూ.45.21 కోట్లు అని స్పష్టం చేసింది. టీజీసీఎస్‌బీ ద్వారా 77 కేసుల్లో రూ.6.83 కోట్లు రికవరీ చేసినట్లు తెలిపింది.నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో.. హైదరాబాద్‌లో 779 కేసుల్లో రూ.4.04 కోట్లు, సైబరాబాద్‌లో 755 కేసుల్లో రూ.3.22 కోట్లు, రాచకొండలో 167 కేసుల్లో రూ.1.69 కోట్లు రిఫండ్ చేసినట్లు గణాంకాలతో సహా టీజీసీఎస్‌బీ వివరించింది. తెలంగాణ సైబర్ నేర నెట్‌వర్క్ పోర్టల్ ద్వారా మొత్తం 59,953 కేసుల్లో రూ.445.41 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు వివరించింది. అపరిచిత లింకులు, ఓటీపీ()లు, పిన్ ()లు, పాస్‌వర్డ్స్ ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు టీజీసీఎస్‌బీ స్పష్టం చేసింది. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ (లో ఫిర్యాదు చేయాలని బాధితులకు టీజీసీఎస్‌బీ సూచించింది.





# సూర్య బ్రో తగ్గడు - వాన దేవుడు కరుణించడు : ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి

హైదరాబాద్, జూన్ 21 : ఓ వైపు రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరిస్తుంటే, మరోవైపు వడగాలుల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. పైపెచ్చు రోజురోజుకూ పెరుగుతుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని 25 జిల్లాల పరిధిలోని 290 మండలాల్లో వడగాలులు వీస్తున్నాయి. వాటిలో 194 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని మూడొంతుల మండలాల్లో దీని ప్రభావం కనిపించింది.పలు మండలాల్లో 43 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత : నిజానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ సమయానికి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్? కంటే తక్కువగానే నమోదు కావాలి. అయితే అందుకు భిన్నంగా ఈ సంవత్సరం అంతకంతకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని జిల్లాల్లో ఎక్కువ మండలాల్లో ఈ ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 23 మండలాల్లో ఉష్ణోగ్రతలు 40.4 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి.ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు : అయితే ఉత్తర, దక్షిణ ద్రోణుల ప్రభావంతో నేడు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది.

# ముగిసిన కామారెడ్డి కాంగ్రెస్ పంచాయితీ.. షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి రాజీ

హైదరాబాద్, జూన్ 21 : గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన కామారెడ్డి కాంగ్రెస్ అంతర్గత వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. గాంధీభవన్ వేదికగా (ఆదివారం) జరిగిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమక్షంలో ఈ వివాదం ముగిసింది. ఈ పంచాయితీలో కీలక నేతలు షబ్బీర్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి పరస్పరం చేతులు కలిపి, కలిసి పనిచేసేందుకు అంగీకరించారు.క్రమశిక్షణ కమిటీ కీలక సూచనలు..కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉండటానికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఇరువర్గాల నేతలతో సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా కమిటీ నేతలకు పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, కాంగ్రెస్



బలోపేతం కోసం, పార్టీ ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేసింది. నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని అంతర్గతంగా హైకమాండ్ దృష్టికి తీసుకురావాలే తప్ప, బహిరంగ విమర్శలు చేయకూడదని సూచించింది. పార్టీ నేతలు తమ పరిధిలోని వివాదాల కోసం పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగడం సరికాదని, దీనివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. షబ్బీర్ అలీ గతంలో చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలపై తదుపరి సమావేశాల్లో సమగ్రంగా చర్చిస్తామని మల్లు రవి పేర్కొన్నారు.గాంధీభవన్‌కు షబ్బీర్ అలీ.. ఆడియో టేపులపై వివరణ..కాగా, ఈ వివాదంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఇటీవల సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన ఆడియో టేపుల వ్యవహారంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న వివాదాస్పద ఆడియో టేపులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని షబ్బీర్ అలీ కమిటీకి స్పష్టం చేశారు. ఆ వాయిస్ తనది కాదని ఆయన ఖండించారు. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికి, తన ప్రతిష్ఠను దిగజార్చడానికి కొందరు ప్రత్యర్థులు కావాలనే కుట్ర పూరితంగా ఈ ఆడియోను సృష్టించి వైరల్ చేశారని కమిటీ ఎదుట తెలిపారు. షబ్బీర్ చంద్రశేఖర్‌రెడ్డి చేతులు కలపడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

మనవాణికి
TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..


# గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలి



**పల్నాడు, జూన్ 21:** గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజకీయం పుట్టింది గుంటూరులో అంటారని, మరొక 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. బ్రిటీష్ పాలనలో ఎలాంటి అంధకారం ఉందో అటువంటి అంధకారమే జగన్ పాలనలో ఉందని అన్నారు. దేశంలో ఏపీలో మాత్రమే భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆది వారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ..'రెండేళ్లలో ఏం చేశామో పుస్తకం వేసి మరీ చర్చకు రమ్మంటున్నాం. గొడ్డలి పార్టీ పాల నలో పల్నాడులో ప్రతి రోజు ఏదో ఒక వార్త వినాల్సి వచ్చేది. జగన్ ఎన్నో తప్పుడు బటన్లు నొక్కాడు. చంద్రబాబును అరెస్ట్ చేసి.. గొడ్డలి పార్టీ భూస్థాపితం అయ్యే తప్పుడు బటన్ కూడా నొక్కాడు. భాష్యం ప్రవీణ్‌కు టీడీపీలో ఉజ్వల మైన భవిష్యత్ ఉంది. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు పూనకం వస్తుంది'..'ఎన్నికల సభ కంటే ఉత్సాహంగా రెండేళ్ల విజయోత్సవ సభ జరిగింది. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు గురించి అవాకులు చవాకులు పేలుతున్నారు. కృష్ణ కాదు కృష్ణ దేవరాయలు అని గుర్తుపెట్టుకోండి. ఆయన వ్యక్తిత్వం మాకు తెలుసు. ప్రజా సమస్యల గురించి నిత్యం మాట్లాడుతుంటారు' అని అన్నారు.

# శ్రీశైలంలో కాటేజీల వివాదం- దాతృత్వం 'ముసుగులో' - దాతల 'గోల్‌మాల్'

**శ్రీశైలం:** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో దాతృత్వం ముసుగులో జరుగుతున్న గోల్‌మాల్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. 'స్వామి వారికి సేవ చేస్తాం, భక్తుల కోసం కాటేజీలు కట్టిస్తామంటూ' దేవదాయ శాఖ నుంచి స్థలాలు పొందిన కొందరు బడా బాబులు ఆ తర్వాత వాటిని తమ సొంత జాగీరులా మార్చేసుకుం టున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సాఫ్ట్‌వేర్ పేరుతో ఒక సంస్థ చేసిన మాయాజాలంతో పాటు కొందరు రాజకీయ నేతలు, కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నా యి. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి దేవస్థా నానికి అప్పగిస్తామని స్థలాలు తీసుకుంటున్న దాతలు వాటిని తమ ఆధీనంలోనే ఉంచుకో వడం వివాదాస్పదంగా మారుతోంది. దర్శి వైఎ స్సార్సీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వివాదం వెలుగులోకి రావడ ంతో హడావుడిగా వారి ప్రతినిధి దేవస్థానానికి కాటేజీని అప్పగించారు. తాజాగా గత ప్రభుత్వ



ంలో జరిగిన మరో వివాదం వెలుగుచూసింది. '9 అండ్ 9' అనే సంస్థ వైఎస్సార్సీపీ హయాం లో ఆలయానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని దాని నిర్వహణ బాధ్యతలనూ తామే ఉచితంగా చూస ుకుంటామని ముందుకొచ్చింది. దీంతో దేవస్థా నం అధికారులు ఆ సంస్థకు ఒక కాటేజీని కేటాయించారు. విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన అధికారులు : సాధారణంగా ఏడాదికి 30 రోజుల పాటు దాతలకు ఆ కాటేజీని ఇవ్వాలి. కానీ 9 అండ్ 9 సంస్థ కార్యాలయం ఉండడంతో కాటేజీని దాతకు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దాతల ఒత్తిడితో ఆ సంస్థను ఖాళీ చేయాలని ఆదేశించారు. అయినా ఆ సంస్థ ఖాళీ చేయకపోవడంతో దానికి దేవస్థానం అధికారులు విద్యుత్?ను సరఫరాను నిలిపివేశారు. రోజుకు రూ.6 వేల అద్దె వచ్చే కాటేజీని ఆ సంస్థకు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరు జిల్లాకు చెందిన గుత్తేదారు : నెల్లూరు జిల్లాకు చెందిన ఓ బడా గుత్తేదారు మల్లికార్జునస్వామికి పరమ భక్తుడు. దాదాపు రూ.10 కోట్లు విలువ చేసే బంగారు వస్తువులను స్వామివారికి సమర్పించారు. అంతేకాకుండా ఆయన శ్రీశైలంలో ఒక అధునాతన కాటేజీని కూడా నిర్మించారు. ఆ కాటేజీపైన ఒక అంతస్తును కూడా నిర్మించుకుని దాన్ని అతిథిగృహంలా ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఆ గుత్తేదారు మిత్రుడైన ట్రస్టుబోర్డు సభ్యుడు కూడా దాన్ని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. తెలంగాణకు చెందిన ఓ మహిళా నేత, మాజీ మంత్రి కూడా శ్రీశైలంలో ఒక కాటేజీని నిర్మించారు. నిర్మాణం పూర్తైన మూడు సంవత్సరాల వరకు దాన్ని అధికారులకు అప్పగించలేదు. అధికారులు ఒత్తిడి చేయడంతో ఎట్టకేలకు కాటేజీని అధికారులకు అప్పగించారు. కాటేజీలోని ఒక గదిని ఎవరికీ ఇవ్వొద్దని, తనకు ఉంచాలని పట్టుపట్టడంతో అధికారులకు దిక్కుతోచని స్థితి ఎదురవుతోంది. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి ఇంకా దేవస్థానానికి అప్పగించని కాటేజీలను త్వరలో స్వాధీనం చేసుకుంటామని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు.

# ప్రతిరోజూ మెడిటేషన్, ప్రాణాయామం చేయాలి

**తిరుపతి:** ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని చొర వతో 190 దేశాల్లో యోగా దినోత్సవం నిర్వ హిస్తున్నారని చెప్పారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు ప్రపంచానికి మార్గనిర్దేశం చేయ గలిగేది భారత్ అని వ్యాఖ్యానించారు. యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాం క్షలు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిప ల్ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా ంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. అంతకుముందు చంద్రబాబు యోగా గురువు రాందేవ్ బాబాతో కలిసి ఆసనాలు వేశారు. సంక్లిష్టమైన యోగాసనాలను ముఖ్యమ ంత్రి సునాయసంగా వేశారు. బాబా రాందేవ్ కలిసి ముప్పావు గంట పాటు యోగాసనాలు వేశారు. అలాగే వేదికపై బాబా రాందేవ్ మంత్రి లోకేశ్‌తో యోగసనాలు వేయించారు. అనులో మ, విలోమ పద్ధతిలో ప్రాణాయామం చేయిం చారు. ఈ దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వెంకటేశ్వర సుప్రభాతం, గోవింద



నామ స్మరణతో చేసిన యోగా సాధన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు అచ్చెన్న, దుర్గేశ్, సత్యకుమార్?తో పాటు వేలాది మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. 'ఆరోగ్యానికి కంటే మించింది లేదు. రోజూ అరగంట యోగా చేయాలి. ప్రతిరోజూ మెడిటేషన్, ప్రాణాయామ ం చేయాలి. ఆస్పత్రికి వెళ్లే అవసరం లేకుండా జీవించవచ్చు. నేను 30 ఏళ్లుగా యోగా సాధన చేస్తున్నా. అనేక ఒత్తిళ్లు ఉంటాయి యోగాతోనే అధిగమిస్తున్నా. సాంకేతికతతో పాటు యోగా ఆధ్యాత్మిక సాధన చేయాలి. ఆస్పత్రులకు వెళ్లకుండా ఉండేందుకు యోగా దోహదం చేస్తుంది. రాందేవ్ బాబా 40 ఏళ్లుగా యోగా సేవలందిస్తున్నారు. యోగాలో దేశానికే కాదు ప్రపంచానికే ఆయన మార్గదర్శకుడు. రాందేవ్ బాబాతో యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేనని' చంద్రబాబు పేర్కొన్నారు. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దామని చంద్రబాబు వివరించారు. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. 1.33 లక్షల కేంద్రాల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేశారని పేర్కొన్నారు. ఇంటింటికీ యోగా చేరాలి, ప్రజారోగ్యం బాగుండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తామని తెలిపారు. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని వెల్లడించారు. స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ కోసం నిపుణుల బృందం ఏర్పాటు చేస్తామని అలాగే యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాభ్యాసకులతో ప్రతిజ్ఞ చేయించారు. "జంక్ ఫుడ్ వద్దు ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా పెడదాం. రసాయన రహిత ఆహారం స్వీకరిస్తే అనారోగ్యం దరిచేరదు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం. ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం. సంజీవనిలో యోగా చేరుస్తాం". –

# ప్రధాని మోదీ చొరవతో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు



**నెల్లూరు, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. (ఆదివారం) నెల్లూరులోని స్వతంత్ర పార్క్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాకర్స్, కరాటే స్టూడెంట్స్‌తో కలిసి మంత్రి యోగాసనాలు ఆచ రించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లా డారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో యోగా దినోత్సవం జరుపు కోవడం భారతీ యులందరికీ గర్వ కారణమని వ్యాఖ్యానిం చారు. భారతీయ సంస్కృతైన యోగాకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో యోగా వేడుకలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, తద్వారా రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమని చెప్పకొచ్చారు. జగన్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన స్వతంత్ర పార్క్‌ను తాము అద్భుతంగా పునరుద్ధరిం చామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి



ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమచేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల.. ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా.. కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు.

# అల్లూరి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత 1,125 కిలోల సరకు స్వాధీనం

**అల్లూరి సీతారామరాజు జిల్లా:** నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతం మీదుగా అక్రమంగా రవాణా అవుతున్న భారీ గంజాయి డంప్‌ను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మెరుపుదాడి చేశారు. పాడేరు ఏజెన్సీ పరిధిలోని ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు సమీపం లో ఈ భారీ పట్టివేత జరిగింది. 1,125 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ సరకు విలువ మార్కెట్లో సుమారు రూ. 5 కోట్ల 62 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. రూట్ మార్చిన స్మగ్లర్లు : స్మగ్లర్లు పోలీసుల కళ్లుగప్పేందుకు కొత్త రూట్ ఎంచుకున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దులను వాడుకున్నారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా 'జనతా పై' అనే ప్రాంతం నుంచి గంజాయిని బయలుదేరారు. అక్కడి నుంచి ఆంధ్రాలోని ముంచంగిపుట్టు మీదుగా రవాణా చేస్తున్నారు. ఏపీ సరిహద్దులు దాటుకుని మళ్లీ ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ గీశారు. దట్టమైన కొండ మార్గాలను ఆసరాగా చేసుకుని ఓ బొలెరో వాహనంలో సరకును తరలిస్తున్నారు. ఫోన్ ట్రాకింగ్‌తో చిక్కారు : స్మగ్లర్లు



ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసినా పోలీసుల నిఘా ముందు తేలిపోయారు. పోలీసులకు గంజాయి రవాణాపై ముందస్తు సమాచారం అందింది. ఎన్‌సీబీ విశాఖ డివిజన్ ఎస్పై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. స్మగ్లర్ల కదలికలను పసిగట్టేందుకు టెక్నాలజీని వాడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వారి కాల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. వారు కచ్చితంగా ఎక్కడున్నారో గుర్తించి, బూసిపుట్టు వద్ద వాహనాన్ని అడ్డగించి సరకును సీజ్ చేశారు. ఈ మెరుపు ఆపరేషన్‌లో బొలెరో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు ఆంధ్రాకు చెందిన వారు కాగా, మరొకరు ఒడిశాకు చెందిన వ్యక్తి. ఆంధ్రాకు చెందిన గోపాలు, అనంతరామ, అలాగే ఒడిశాకు చెందిన కరణ్ అనే నిందితులను అరెస్టు చేశారు. వాహనంలో ఉన్న గంజాయిని తూకం వేయగా అది 1,125 కిలోలు ఉన్నట్లు తేలింది. కిలో గంజాయి విలువ రూ.50 వేల చొప్పున లెక్కిస్తే, మొత్తం సరకు విలువ రూ.5.62 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. అందుకే ఈ దారులు : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపింది. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు 'ఈగల్ టీమ్స్'ను ప్రత్యేకంగా రంగంలోకి దించింది. విశాఖ, అల్లూరి జిల్లాల ఏజెన్సీలో గంజాయి సాగును కంప్లీట్‌గా ధ్వంసం చేసింది. ఏపీలో గంజాయి దొరకడం కష్టంగా మారడ ంతో స్మగ్లర్లు పక్క రాష్ట్రమైన ఒడిశా వైపు చూస్తు న్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా ఏపీ బార్డర్ మీదుగా రవాణా చేస్తూ పట్టుబడు తున్నారు. గంజాయి స్మగ్లర్లు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు వాడుతున్నారు. గతంలో మొక్కలు, ఆకుల రూపంలో గంజాయిని తరలించేవారు. కానీ ఇప్పుడు మరింత అడ్వాన్స్ అయ్యి గంజాయిని ద్రవరూపంలోకి మారుస్తున్నారు. తద్వారా తనిఖీల్లో పోలీసుల కళ్లు గప్పాలని చూస్తున్నారు. ఏపీలో సాగును నిర్మూలించినా, ఒడిశా నుంచి వస్తున్న సరకును ఆపడానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరమని అధికారులు భావిస్తున్నారు. కొనుగోలుదారుల కోసం వేట : పట్టుబడిన సరకును ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలింది. దీంతో జైపుర్‌లో ఉన్న అసలు కొనుగోలుదారులను పట్టుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. వారెవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. జైపుర్‌లోని ముఠా సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతర్రాష్ట్ర ముఠాల ఆటకట్టించే వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగు తుందని ఎన్‌సీబీ అధికారులు స్పష్టం చేశారు.

# ప్రపంచానికి యోగా ఓ వరం



**విశాఖపట్నం, జూన్ 21:** ప్రపంచానికి యోగా ఒక వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభివర్ణించారు. ఆదివారం యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకున్నామని వివరించారు. ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నా యని పేర్కొన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో అధికారులతోపాటు ప్రజలు పాల్గొంటున్నారని మంత్రి అనిత తెలిపారు. నేడు చిన్న చిన్న పిల్లలు కూడా ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా జీవిం చడానికి, ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతేడాది విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యోగాసనాలు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని హోం మంత్రి అనిత వివరించారు. ప్రపంచానికి యోగా పరిచయం చేసిన భారత్: పల్లాప్ర పంచానికి యోగాను భారత్ పరిచయం చేసిం దని టీడీపీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకా ంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా భాగం కావాలన్నారు. యోగాను సీఎం చంద్రబాబు గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్తున్నారని వివరిం చారు. వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చాం: జిల్లా కలెక్టర్‌గత నెల రోజులుగా విశాఖపట్నం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిం చామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ ఎక్స్- సర్వీస్‌మెన్ థీమ్‌తో నేవీ సహకారంతో ఈ యోగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు పాలనా యంత్రాంగం భాగస్వామ్యం అయిందని అన్నారు. ఇందులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఏయూ తోపాటు పలు సంస్థలు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాయని వివరించారు. రుషి కొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యోగాను ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప సంపద అని అభివర్ణించారు. యోగా ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పొందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని పేర్కొన్నారు. యోగా ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, మరింత మందికి చేరవేయాల్సి బాధ్యత ఉందని విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ చెప్పారు.

# సాయికృష్ణ కేసులో కీలక మలుపు.



**అమరావతి, జూన్ 21:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో దర్యాప్తు సంస్థ కీలక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పాత్రపై విచారణాధికారి ఏసీపీ దైవ ప్రసాద్ బృందం దృష్టి సారించింది. ఈ మొత్తం వ్యవహారంలో మార్కాపురం నుంచి విజయవాడ వరకు జరిగిన ఎపిసోడ్ అత్యంత కీలకంగా మారింది. నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేసే క్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నవీన్‌తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు మార్కాపురం వెళ్లినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. అక్కడ సాయికృష్ణను అదుపులోకి తీసుకున్న ఈ ముగ్గురు సిబ్బంది, ఒక ప్రైవేట్ వాహనంలో విజయవాడకు తరలించినట్లు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ లతాకుమారి, ఎస్ఐ నవీన్, ఇద్దరు కానిస్టేబుళ్లను సుదీర్ఘంగా విచారించిన పోలీసులు.. వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. అసలు ఎవరి రాతపూర్వక లేదా మౌఖిక ఆదేశాల మేరకు వీరు ప్రైవేట్ వాహనంలో మార్కాపురం వెళ్లారు?. అక్కడ సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నాక ఎవరికి అప్పగించారు? అనే కోణంలో పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా అనే దిశగా ఆ రాత్రి స్టేషన్ రికార్డులను, సీసీటీవీ దృశ్యాలను అధికారులు ల్యాబ్‌కు పంపారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# నీట్ యూజీ రీఎగ్జామ్- పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఆదివారం జరిగే నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు సర్వసిద్ధమైంది. పరీక్షను పారద ర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుం డా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా అధికా రులు విస్తృత భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యం లో ఈసారి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు శాఖలు అత్యంత అప్రమ త్తంగా వ్యవహరిస్తున్నాయి.సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘాదేశంలోని 551 నగరాల్లోని 5,440 పరీక్షా కేంద్రాలతో పాటు విదేశాల్లోని 14 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించను న్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షలకుపైగా మంది విద్యారు లు హాజరుకానున్నారు. గతంలో ప్రశ్న పత్రాలు లీకైన నేపథ్యంలో ఎన్?టీఏ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు, దివ్యాంగులకు సాయం త్రం 6.20 గంటల వరకు పరీక్ష రాసే అవకాశ ం కల్పించారు. స్థానిక ఇంటెలిజెన్స్ యూనిట్లు, క్రిమినల్ ఇంటెలిజెన్స్ బృందాలను అప్రమత్తం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడి యా వేదికలపై 24 గంటలూ నిఘా కొనసాగు



తోందని, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2లక్షల సిబ్బంది మోహరింపు పరీక్షల సమర్థ నిర్వహణకు 2 లక్షల మందికి పైగా సిబ్బంది సేవలను వినియోగిస్తున్నారు. ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాల భద్రత కోసం సీఏపీఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలుగా పనిచేయను న్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో భద్రతా సిబ్బందిని మోహరించారు. విద్యార్థులు అడ్మిట్ కార్డు, గుర్తింపు కార్డు, ఫొటో మినహా ఇతర వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని, పరీక్షా కేంద్రాల్లోనే పెన్నులు అందజేస్తామని అధికారులు తెలిపారు. పరీక్ష సీసీటీవీలుదేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణ కోసం భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. లఖ్?నవూలోని 75 పరీక్షా కేంద్రాల వద్ద త్రిస్థాయి పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు జాయింట్ పోలీస్ కమిషనర్ బబ్లూ కుమార్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల కోసం భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) సెక్షన్ 163 అమలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీలు, జామర్లు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లకు వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సైబర్ కేఫేలు, ఫొటోకాపీ దుకాణాలపై కూడా నిఘా పెంచారు. పరీక్షా కేంద్రాల్లో జామర్లు, సీసీటీవీ కెమెరాలు, కట్టుదిట్టమైన తనిఖీ ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక సదుపాయాలను యంత్రాంగం సిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశారు.“అవకతవకలకు తావు రీ-నీట్ పరీక్షపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే స్పందిస్తూ, గతంలో జరిగిన అవకతవకలు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయని అన్నారు. ఈసారి ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. “గతంలో జరిగిన స్కామ్ వల్ల విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తుండటం బాధాకరం. అయితే, అవకతవకలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈసారి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరుగుతాయని ఆశిస్తున్నాం” అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు.పారదర్శక పరీక్ష నిర్వహణపై దృష్టిదేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల భద్రత నుంచి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ వరకు ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. కట్టుదిట్టమైన తనిఖీలు, నిఘా వ్యవస్థలు, ఇంటెలిజెన్స్ మానిటరింగ్, భారీ పోలీసు బందోబస్తుతో ఈసారి రీ-నీట్ పరీక్షను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

# బీజేపీ కుట్రలు ప్రజలకు తెలియాలనే ఈ పోరాటం


**న్యూఢిల్లీ, జూన్ 21:** తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని అధికార బీజేపీ, ఎన్నికల సంఘం(జుజ) లాలూచీ పడి కుట్రపూరితంగానే తన నామినేషన్‌ను తిరస్కరించాయని ఆమె ధ్వజమెత్తారు. తనపై వస్తున్న ఆరోపణలను మీనాక్షి పూర్తిగా ఖండించారు. తన రాజ్యసభ సీటును అక్రమంగా చోరీ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవునామినేషన్ పత్రాల్లో తప్పుడు సమా చారం ఇచ్చానంటూ వస్తున్న వార్తలపై మీ నాక్షి నటరాజన్ స్పష్టతనిచ్చారు. ‘నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవు. అసలు నామినేషన్ పత్రంలో ‘లీగల్ నోటీస్’కు సంబంధించిన ప్రత్యేక కాలమ్ ఎక్కడా లేదు. లేని కాలమ్‌ను సాకుగా చూపి, సాంకేతిక కారణాల పేరుతో నా నామినేషన్‌ను తిరస్కరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం’ అని ఆమె మండిపడ్డారు. కావాలనే బీజేపీ తనపై అబద్ధాలు సృష్టిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించా రు.కాంగ్రెస్ నేతల పాత్ర లేదు.. అంతా బీజేపీ కుట్రే!ఈ నామినేషన్ తిరస్కరణ వెనుక సొంత పార్టీ నేతల హస్తం ఉందంటూ వస్తున్న పుకార్లను ఆమె తోసిపుచ్చారు. ‘నా నామినేషన్



తిరస్కరణలో కాంగ్రెస్ నేతల పాత్ర ఏమాత్రం లేదు. మా పార్టీ అంతా ఏకతాటిపైనే ఉంది. ఇదంతా పూర్తిగా బీజేపీ ఆడిన నాటకం. ప్రజాస్వామ్య వ్యవస్థలను వాడుకుని బీజేపీ చేసు ్న కుట్రలను, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లడమే నా ప్రస్తుత పోరాటం’ అని మీనాక్షి స్పష్టం చేశారు. ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాంకేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి లొంగి ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిం చిందని, విపక్ష నాయకులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆమె ఆరోపించారు. చట్టబద్ధంగా దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని కుతంత్రాలతో లాక్కున్నారని, ఈ అన్యాయంపై వెనక్కి తగ్గేదే లేదని, ప్రజల మద్దతుతో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తానని మీనాక్షి నటరాజన్ తేల్చిచెప్పారు.

# పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.

**కోల్‌కతా, జూన్ 21:** పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొన్న ఘట నలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఘటనకు సంబ ంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం నార్త్ బెంగాల్ స్టేట్ ట్రా న్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు చెందిన బస్సు మైనాగురి నుంచి డోమోహానికి బయలు దేరింది. ఉల్లదబారి ఏరియాలో బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్‌ను ఢీకొట్టింది.దీంతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమచారం అందుకున్న



పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని జల్పాయ్‌గురి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఐదు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 23 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మందిలో చాలా మం ది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికా-ఇరాన్ చర్చలకు రంగం సిద్ధం

**అమెరికా-ఇరాన్:** మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించి తుది, సాంకేతిక అంశాలపై చర్చించేందుకు ఇరు దేశాలు సిద్ధమయ్యాయి. స్విట్జర్లాండ్ (స్విస్) వేదికగా జరగనున్న ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం స్విట్జర్లాండ్ చేరుకున్నారు. మిగతా అమెరికా ప్రతినిధులైన స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విస్‌లో ఉన్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. ఈ చర్చల్లో ఇరాన్, అమెరికాతోపాటు మధ్యవర్తిత్వం



వహిస్తున్న పాకిస్తాన్, ఖతార్ కూడా పాల్గొంటున్నాయి. ఈ చర్చల్ని సాంకేతికపరమైన అంశాలుగా పేర్కొంటున్నారు. ఆదివారమే ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. నిజానికి ఈ చర్చలు గత శుక్రవారమే జరగాలి. కానీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ చర్చలకు నిరాకరించింది. దీంతో ఆదివారం మళ్లీ చర్చలు జరిగే ఛాన్స్ ఉంది. చర్చలు సానుకూలంగా సాగుతాయని ఆశిస్తున్నట్లు జేడీ వాన్స్ చెప్పారు. ఇరాన్ అణుకార్యక్రమంతోపాటు ప్రాంతీయ భద్రత ప్రధానంగా ఈ చర్చలు జరుగుతాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలను ఐక్యరాజ్యసమితి కమిటీ తనిఖీ చేసేందుకు అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అలాగే, ఖతార్‌లో నిలిపివేసిన ఆరు బిలియన్ డాలర్ల ఇరాన్ డబ్బులను తీసుకునేందుకు అమెరికా అంగీకరించనుంది.

# ప్రపంచ శాంతికి యోగా మార్గం చూపుతుంది అన్ని వయసుల వారు ఆచరించాలి : ప్రధాని మోదీ

**కోల్‌కతా:** యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఏడాదిలో సుదీర్ఘమైన రోజు అయి నందునే జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ శాంతికి కూడా మార్గం చూపగలదని, అన్ని వయసుల వారు యోగాను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు‘జూన్ 21 భూమిపై కొంతభాగంలో ఏడాదిలోనే సుదీర్ఘమైనరోజు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కారణంగా ఈ రోజు విశ్వంలోనే అతిపెద్ద సామూహిక కార్యక్రమంగా నిలుస్తోంది. విశ్వంలోని వేర్వేరు భాగాల్లో యోగాకు సంబంధించి ఒకదానిని మించి మరొకటి అనే విధంగా అద్భుతచిత్రాలు వస్తున్నాయి. దేశంలో హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం వరకు, తూర్పున బంగాల్ నుంచి పశ్చిమాన సౌరాష్ట్ర వరకు దేశమంతా యోగాశక్తితో చైతన్యవంతంగా కనిపిస్తోంది. యోగాను కేవలం ప్రత్యేక సందర్భాలకు మాత్రమే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జీవనశైలి వ్యాధులు,



మానసిక ఒత్తిడి, అంటురాని వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో యోగ ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శకంగా నిలుస్తోంది’ అని మోదీ పేర్కొన్నారు.‘70 ఏళ్లలోనూ ఆరోగ్యంగా ఉండాలి“ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అంటే వయస్సు పైబడినా సామర్థ్యం తగ్గకూడదు. యోగా మన జీవితం నిరంతర వృద్ధి చెందేలా చేస్తుంది. 20 ఏళ్ల వయసులో ఉన్నదానికంటే 40 ఏళ్లలో మరింత శరీర సౌలభ్యాన్ని కలిగి ఉండాలి. 30 ఏళ్ల వయసుతో పోలిస్తే 50 ఏళ్లలో మరింత ఉత్సాహంగా ఉండాలి. 50ఏళ్లలో కంటే 70ఏళ్ల వయస ులో మరింత రోగ నిరోధకత కలిగి ఉండాలి. అందుకు యోగా సహాయపడుతుంది. మన శరీరాన్ని అనువుగా, మన శక్తిస్థా యులు అధికం గా ఉండేందుకు యోగా సాయపడుతుంది. అలాగే ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితం గడపడానికి కూడా సాయపడుతుంది. జీవనశైలి వల్ల వచ్చేరోగాలను దూరం చేస్తుంది. అంతేకాకుండా జీవితకాలం నిత్య విద్యార్థిగా ఉండాలని యోగా బోధిస్తుంది. మన గురించి మనం ఎంత ఎక్కువ తెలుసుకుంటే మనల్ని మనం అంత మెరుగ్గా మలుచుకోగలం. అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యమనే యోగా థీమ్ కేవలం వయసు పైబడినవారికే కాదు. అన్ని వయసుల వారికీ సంబంధించినదని భావించాలి.”--నరేంద్ర మోదీ, ప్రధానమంత్రిఈ కార్యక్రమంలో బంగాల్ గవర్నర్ ఆర్?ఎన్? రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది యోగా సాధకులతో కలిసి ప్రధాని మోదీ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండాలనే థీమ్‌తో ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాల్లో వేడుకలుఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 210కు పైగా భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటు న్నాయి. ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి యోగ ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతు న్న నేపథ్యంలో ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనశైలిపై అవగాహన పెంచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంది.యోగా దినోత్సవానికి ప్రపంచ గుర్తింపుప్రధాని నరేంద్ర మోదీ 2014లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయి యోగా దినోత్సవాన్ని ప్రకటించాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు తెలిపాయి. అనంతరం 2015 జూన్ 21న తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడింది. అప్పటి నుంచి యోగ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సమగ్ర జీవనానికి ప్రతీకగా మారి కోట్లాది మందిని ఒకే తాటిపైకి తీసుకొస్తోంది.

# ‘భయం, ఆందోళన లేకుండా పరీక్షకు వెళ్లండి నీట్ అభ్యర్థులకు ధర్మేంద్ర ప్రధాన్ సూచన

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న నీట్ యూజీ రీ-ఎగ్జామ్‌కు సుమారు 22 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఈ క్రమంలో అభ్యర్థులకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక సూచనలు చేశారు. పరీక్ష నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి భయం, ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని తెలిపారు. దిల్లీ యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్ర మంలో మాట్లాడిన ఆయన, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలు ఆడకూడదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. పరీక్షకు కొన్ని గంటల ముందు అనవసరమైన భయాన్ని సృష్టించడం సరైంది కాదని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపేలా ఏ చర్యలు చేయకూడదని తెలిపారు. అదే సమయంలో, కొందరు బాధ్యతగల వ్యక్తులమని చెప్పుకుంటూ విద్యార్థుల్లో అనవసర ఆందోళన కలిగించే వ్యాఖ్యలు చేశారని పరోక్షంగా విమర్శి ంచారు. అభ్యర్థులు అందరూ తప్పకుండా మంచి మార్కులు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యార్థులకు ఎన్?టీఏ కీలక సూచనలునీట్ యూజీ పరీక్ష నేపథ్యంలో అభ్యర్థులకు ఎన్?టీఏ కూడా కీలక సూచనలు చేసింది. ఉదయం 11 గంటల నుంచి పరీక్ష




కేంద్రాల్లో ప్రవేశం ప్రారంభమవుతుందని, 1:30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపింది. ఆ తర్వాత ఎవరినీ అనుమ తించబోమని స్పష్టం చేసింది. ట్రాఫిక్ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించింది. ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని పేర్కొంది. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, గుర్తింపు కార్డు, ఫోటోలు తీసుకురావాలని సూచించింది. అలాగే అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచనలు జారీ చేసింది, ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని పేర్కొంది. అలాగే తాజా అడ్మిట్ కార్డులు తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. మే 3 పరీక్షకు ఇచ్చిన అడ్మిట్ కార్డు ఈ రీ-ఎగ్జామ్‌కు చెల్లదని స్పష్టం చేసింది. అభ్యర్థులకు ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సాప్ ద్వారా సమాచారం పంపినట్లు తెలిపింది. జూన్ 20వ తేదీ సాయంత్రం 7 గంటల సమయం వరకు కూడాఇంకా కొంతమంది విద్యార్థులు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేయలేదని కూడా వెల్లడించింది. వారి వాట్సాప్ నంబర్లకు అడ్మిట్ కార్డులు పంపించినట్లు తెలిపిందిగతంలో జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఆ పరీక్షను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సీబీఏ దర్యాప్తును ఆదేశించింది. అందులో భాగంగానే ఇప్పుడు రీ-ఎగ్జామ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల సమర్థ నిర్వహణకు 2 లక్షల మందికిపైగా సిబ్బందిని మోహరించారు. ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాల భద్రత కోసం సీఏపీఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలుగా పనిచేయనున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో భద్రతా సిబ్బందిని మోహరించారు. దేశంలోని 551 నగరాల్లోని 5,440 పరీక్షా కేంద్రాలతో పాటు విదేశాల్లోని 14 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షలకుపైగా మంది విద్యార్థులు హాజరుకానున్నారు. గతంలో ప్రశ్న పత్రాలు లీకైన నేపథ్యంలో ఎన్‌టీఏ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు, దివ్యాంగులకు సాయంత్రం 6.20 గంటల వరకు పరీక్ష రాసే అవకాశం కల్పించారు.

# మాజీ సీఎం పినరయి విజయన్ కూతురుకు ఈడీ సమన్లు.

**కేరళ:** మాజీ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షాకిచ్చింది. ఆయన కూతురు టీ వీణాకు మనీ లాండరింగ్ కేసులో సమన్లు జారీ చేసింది. సీఎంఆర్ఎల్ అనే మైనింగ్ కంపెనీతోపాటు ఆమె ఐటీ కంపెనీకి సంబంధించి మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోప ణలపై ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 29న వీణా తమ ఎదుగ వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. వీణాకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నోటీసులు ఇవ్వడం ఇది రెండోసా ారి. గతంలోనే ఒకసారి నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. ఈ నెల 17న ఆమెను కోచిలోని ఈడీ ఆఫీసులో అధికారులు విచారి ంచారు. దాదాపు తొమ్మిది గంటలకుపైగా ఆమెను విచారించారు. ఆమెపై పీఎంఎల్ఏ యాక్ట్ కింద నమోదైన కేసుపై ఈ విచారణ సాగుతోంది. జూన్ 19న ఈడీ అధికారులు తిరువనంతపురంలోని ఆమె బ్యాంకు లాకర్లను కూడా తనిఖీ చేశారు. మూడు రోజుల క్రితం జరిగిన విచారణలో ఆమె ఇచ్చిన వాంగ్మూలం, బ్యాంకు లాకర్ల తనిఖీల తర్వాత మరింత విచారణ అవసరమని ఈడీ అధికారులు భావించారు. అందుకే ఆమెకు మరోసారి సమన్లు జారీ చేశారు. ఈ నెల 29న మరోసారి తమ ఎదుట హాజరు



కావాలని వీణకు సూచించారు. ఈ కేసులో మరో నలుగురికి కూడా అధికారులు ఇప్పటివరకు విచారించారు.సీఎంఆర్ఎల్ సంస్థ నుంచి వీణకు చెందిన ఐటీ సంస్థకు రూ.2.87 కోట్లు బదిలీ అయ్యాయని ఈడీ గుర్తించింది. ఏ సేవలు అందించకుండానే వీణ సంస్థకు చెల్లింపులు జరిగాయి. అలాగే, ఇతర లోన్లకు సంబంధించి కూడా అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపిస్తోంది. దీంతో వీటిని ఈడీ విచారిస్తోంది. మరోవైపు పినరయి కూతురును ఈడీ విచారించడంపై కేరళలో ప్రతిపక్ష ఎల్డీఎఫ్ కూటమి కేంద్రంపై విమర్శలు చేస్తోంది. రాజకీయంగా వేధించేందుకే ఈ విచారణ అని విమర్శిస్తున్నారు.

# జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం- 84 వేల మంది ఋషులు తపస్సు చేసిన దేవభూమి ఇదే!

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా దర్శించాలని ఎదురు చూసే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం. ఎనభై నాలుగు వేలమంది ఋషులు తపస్సు చేసిన తపోభూమిగా, ముక్కోటి దేవతలు కొలువుదీరిన దేవభూమిగా నైమిశారణ్యం ప్రసిద్ధి చెందింది. అందమైన ప్రకృతి సౌందర్యాలు మధ్య, ప్రశాంతమైన వాతావరణంలో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండే ఆలయ సముదాయాలతో అలరారే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం క్షేత్రం విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

పురాణాల పుట్టినిల్లు!హిందూ సంప్రదాయం ప్రకారం ఏ వ్రతం చేసినా, ఏ పూజ చేసినా ఆ వ్రతానికి ఒక కథ ఉంటుంది. ప్రతి కథలోనూ 'పూర్వం నైమిశారణ్యంలో సూత మహాముని శౌనకాది ఋషులకు' అంటూ కథ ప్రారంభం కావడం మనకు తెలిసిందే! ప్రత్యేకించి సత్యనారాయణ స్వామి వ్రత కథ, వినాయక చవితి వ్రత కథ వంటి వాటిల్లో ఈ ప్రస్తావన మనందరికీ సుపరిచితమే! అలాగే వ్యాసమహర్షి అష్టాదశ పురాణాలు ఇక్కడే రచించారని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శ్రీ మద్ భాగవతం, పద్మ పురాణం, వాయు పురాణం, మార్కండేయ పురాణం వంటి అనేక పురాణాలు తొలిసారిగా ఋషులకు వివరించిన దివ్య ప్రదేశమే నైమిశారణ్యం. అందుకే ఈ క్షేత్రాన్ని పురాణాల పుట్టినిల్లుగా పిలుస్తారు.నైమిశారణ్యం ఎక్కడుంది?

నైమిశారణ్యం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో గోమతి నదీతీరంలో వెలసి ఉంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు స్వయంవ్యక్తమైన 8 తపోవనాల్లో నైమిశారణ్యం కూడా ఒకటి. భగవంతుడు తనంత తానే స్వయంగా ప్రకటితమైన ప్రదేశాలు దివ్యాలయాలుగా విరాజిల్లుతున్నాయి. అవే శ్రీరంగం, తిరుమల, ముక్తినాథ్, శ్రీముష్ణం, తోటాద్రి, పుష్కరం, బద్రీనాథ్, నైమిశారణ్యం. ప్రతి హిందువు తన జీవితకాలంలో ఈ 8 క్షేత్రాలు దర్శించాలని తపిస్తారు. ఇంతటి విశిష్టత కలిగిన నైమిశారణ్యం క్షేత్ర పురాణం గురించి తెలుసుకుందాం.క్షేత్ర పురాణం






ద్వాపర యుగం అంతమై కలియుగ ఆరంభమైన సమయంలో తాము తపస్సు చేసుకోవడానికి ఓ పుణ్య ప్రదేశాన్ని చూపించమని మహర్షులు, ఋషులందరూ కలిసి బ్రహ్మదేవుని ప్రార్థించారంట! అప్పుడు బ్రహ్మ ఓ పెద్ద చక్రాన్ని సృష్టించి, మహర్షులను దానివెంట వెళ్లమని, ఎక్కడైతే ఆ చక్రం ఆగి విరుగుతోందో ఆ ప్రదేశమే తపోభూమి అని, యజ్ఞార్హత కలిగిన ప్రదేశమని సూచించాడంట! చక్రాన్ని అనుసరించిన మునులు

బ్రహ్మదేవుని ఆదేశం మేరకు మునులంతా చక్రాన్ని అనుసరించి వెళ్తే ఆ చక్రానికి ఉండే అంచు అంటే 'నేమి' ఈ అరణ్య ప్రాంతంలో పడిందట! అలా 'నేమి' పడిన అరణ్య ప్రాంతం కాబట్టి ఈ తపోవనానికి నైమిశారణ్యం అనే పేరు వచ్చింది. ఆ విధంగా నైమిశారణ్యం భగవంతుని స్వయంవ్యక్త క్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది.పురాణాలు బోధించిన పుణ్యభూమి

ఈ నైమిశారణ్యంలోనే వ్యాస మహర్షి చతుర్వేదాలను, అష్టాదశ పురాణాలను తన శిష్యులకు బోధించాడంట! అలాగే సూత మహాముని, శౌనకాది మునులకు అష్టాదశ పురాణాలు ఇక్కడే వినిపించాడట! వైశంపాయనుడు కూడా ఇక్కడే భాగవత పారాయణ చేసాడంట! అలాగే సూత ముని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విధానాన్ని, వ్రతకథను తొలిసారిగా నైమిశారణ్యంలోనే వివరించాడంట! అలాగే శ్రీరాముడు నైమిశారణ్యంలోనే అశ్వమేధ యాగాన్ని చేసి, సీతాదేవి పేరిట ఓ గ్రామాన్ని దానం చేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఆ గ్రామాన్నే ఇప్పుడు సీతాపూర్ గా పిలుస్తున్నారు. నడిచే దైవంగా ఖ్యాతి చెందిన శ్రీ ఆది శంకరాచార్యుల వారు కూడా తమ దిగ్విజయ యాత్రలో భాగంగా నైమిశారణ్యాన్ని సందర్శించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.నైమిశారణ్యంలో దర్శించాలి ్సన ఆలయాలుఅనేక ఆలయాలకు నెలవుగా చూద్దాం.చక్రతీర్థంబ్రహ్మదేవుడు విసిరిన చక్రం పడిన పవిత్ర ప్రదేశమే చక్రతీర్థం. ఈ పవిత్ర తీర్థంలో స్నానమాచరిస్తే శారీరక మానసిక రుగ్మతలు నయమవుతాయని విశ్వాసం. ఈ చక్రతీర్థం చుట్టూ వినాయకుడు, సీతారామలక్ష్మణులు ఆలయాలతో పాటు ప్రధానంగా భూతేశ్వర్ మహాదేవ్ మందిరాన్ని కూడా భక్తులు తప్పకుండా దర్శించుకోవాలి. పరమేశ్వరుడు ఇక్కడ స్వయంభువుగా, నైమిశారణ్య రక్షకుడిగా వెలిశాడని అంటారు. సీతాదేవి పూజించిన ఈ స్వామికి అభిషేకం చేస్తే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించిన ఫలం కలుగుతుందని శాస్త్ర వచనం.లలితాదేవి ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో

# నీలి మేఘమాలవో, నీలాల తారవో!

నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాళ్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ – మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడికి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై



వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# వర్షాకాలంలో అనారోగ్యం ముప్పు – "ఆకుకూరలు, బజ్జీలు, పకోడీలతో కాస్త జాగ్రత్త"



వర్షాకాలం వచ్చిందంటే చాలు, జీర్ణక్రియ కొంచెం మందగిస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు మన మీద దాడి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఇలాంటి అనారోగ్య సమస్యల బారినపడకూడదంటే– రోగనిరోధక శక్తిని పెంచే, తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఆహారమే ఔషధమని గుర్తించి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఆరోగ్య రక్ష : పసుపు, దాల్చిన చెక్క, మిరియాలు, వెల్లుల్లి, జీలకర్ర, అల్లం వంటి పదార్థాల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు జలుబు, దగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు నిపుణులు. జలుబు, వికారం, ఆర్థరైటిస్, మైగ్రేన్లు, రక్తపోటు వంటి అనేక వ్యాధుల చికిత్సకు అల్లంను వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని చీఫ్‌అశీఋశ్రీ ౯ాఅసిరి ధాన్యాలు : జొన్నరొట్టె, కొర్ర అన్నం, రాగి సంగటి ఇలాంటివి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్?ను సమతౌల్యం చేయడంలో సాయపడతాయి. అందుకే, ఈ చిరుధాన్యాలను ఆరోగ్యసిరి అనడంలో అతిశయం లేదు.

వేడివేడిగా : వర్షాకాలంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు, పానీయాలు వేడివేడిగా ఉండాలి. అవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయం టున్నారు నిపుణులు. గొంతు, జలుబు సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణక్రియ మెరుగుపడుతుందట.న్యూస్ పేపర్లో ప్యాక్‌చేసిన ఫుడ్స్? తింటున్నారా – ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?ప్రొటీన్లు : శనగ, పెసర, కందిపప్పు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందట. పండ్లు : యాపిల్, బొప్పాయి, అరటి, దానిమ్మ, జామ తదితర పండ్లు తినడం వల్ల సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి బలం చేకూరి, అలసట తగ్గుతుందట. యాపిల్ శక్తిని సరఫరా చేయడమే కాకుండా శరీరంలో పెరుగుదల, ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక ముఖ్యమైన ప్రక్రియలలో కూడా పాల్గొంటాయని చీఫ్‌అశీఋశ్రీ

ఘాటైన రసం : గ్లాసున్నర నీళ్లలో కొన్ని టొమాటో ముక్కలు, తగినంత అల్లం తరుగు, మిరియాల పొడి, జీలకర్ర, ఉప్పు, పసుపు వేసి మరిగించి.. తాలింపు వేయాలట. చివర్లో కొత్తిమీర జోడించాలి. ఇలా చేస్తే ఘాటైన రసం తయారైపోతుంది. ఇది జలుబు, దగ్గుల నుంచి ఉపశమనం కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.వీటికి చెక్ పెట్టేయండి : పకోడీలు, బజ్జీలు లాంటివి ఈ సీజన్?లో తర్వగా జీర్ణం కావని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటున్నారు. కూరలు అవసరమైనంతే వండుకోవడం మంచిదట. ఎక్కువ మోతాదులో వండి, ఫ్రిజ్?లో నిల్వ చేసి తొనొద్దు. ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివే కానీ, వాటికి పురుగు చేరుతుంది కాబట్టి, దూరంగా ఉంటేనే మేలు.వీటితో జాగ్రత్త : అనాస, బొప్పాయి తదితర పండ్లను ముక్కలుగా కోసి అమ్ముతుంటారు. వాటి మీద ఈగలు వాలతాయి. అలాగే, వాతావరణంలో తేమ వల్ల బ్యాక్టీరియా చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. దుమ్ము, ధూళితో అవి కలుషితమౌతాయట. అవి తింటే.. జలుబు, జ్వరాలు రావొచ్చు. అలాగే, చల్లటి పానీయాలతో దగ్గు, జలుబు వంటి ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, వీటికి దూరంగా ఉండటం మంచిది.చీఋజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిదొొంచెం మందగిస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు మన మీద దాడి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఇలాంటి అనారోగ్య సమస్యల బారినపడకూడదంటే– రోగనిరోధక శక్తిని పెంచే, తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఆహారమే ఔషధమని గుర్తించి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఆరోగ్య రక్ష : పసుపు, దాల్చిన చెక్క, మిరియాలు, వెల్లుల్లి, జీలకర్ర, అల్లం వంటి పదార్థాల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు జలుబు, దగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు నిపుణులు. జలుబు, వికారం, ఆర్థరైటిస్, మైగ్రేన్లు, రక్తపోటు వంటి అనేక వ్యాధుల చికిత్సకు అల్లంను వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని చీఫ్‌అశీఋశ్రీ ౯ాఅసిరి ధాన్యాలు : జొన్నరొట్టె, కొర్ర అన్నం, రాగి సంగటి ఇలాంటివి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్?ను సమతౌల్యం చేయడంలో సాయపడతాయి. అందుకే, ఈ చిరుధాన్యాలను ఆరోగ్యసిరి అనడంలో అతిశయం లేదు.

వేడివేడిగా : వర్షాకాలంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు, పానీయాలు వేడివేడిగా ఉండాలి. అవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయం టున్నారు నిపుణులు. గొంతు, జలుబు సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణక్రియ మెరుగుపడుతుందట.న్యూస్ పేపర్లో ప్యాక్‌చేసిన ఫుడ్స్? తింటున్నారా – ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?ప్రొటీన్లు : శనగ, పెసర, కందిపప్పు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందట. పండ్లు : యాపిల్, బొప్పాయి, అరటి, దానిమ్మ, జామ తదితర పండ్లు తినడం వల్ల సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి బలం చేకూరి, అలసట తగ్గుతుందట. యాపిల్ శక్తిని సరఫరా చేయడమే కాకుండా శరీరంలో పెరుగుదల, ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక ముఖ్యమైన ప్రక్రియలలో కూడా పాల్గొంటాయని చీఫ్‌అశీఋశ్రీ

ఘాటైన రసం : గ్లాసున్నర నీళ్లలో కొన్ని టొమాటో మువండుకోవడం మంచిదట. ఎక్కువ మోతాదులో వండి, ఫ్రిజ్?లో నిల్వ చేసి ఆరోకలుషితమౌతాయట. అవి తింటే.. జలుబు, జ్వరాలు రావొచ్చు. అలాగే, చల్లటి పానీయాలతో దగ్గు, జలుబు వంటి ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, వీటికి దూరంగా ఉండటం మంచిది.చీఋజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నా రాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం

కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**

కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ




నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శుక్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్టించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్థిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమ: అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.

**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

కుబేరుని యంత్రాన్ని భక్తిశ్రద్ధలతో అక్షింతలతో, పారిజాత పూలతో కుబేర అష్టోత్తరాన్ని పఠిస్తూ పూజించాలి. అనంతరం ఓం శ్రీ కుబేరాయ నమ:, ఓం గళ హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి.

కుబేర పూజాఫలం

విశేషమైన శుభ ఫలితాలనిచ్చే ఈ కుబేర పూజ భక్తిశ్రద్ధలతో ఆచరించడం వలన ఎన్నో జన్మల నుంచి వెంటాడుతూ వస్తున్న దారిద్ర్యం తొలగుతుంది. ఈ పూజ చేసిన వారి వంశంలో

మానవాళికి జనంవార్త ప్రతి అక్షరం.. జనం కోసం.. TGTEL/25/A1132

# వికెట్లతో రెచ్చిపోయిన హెన్రీ భారీ విజయంతో సిరీస్‌లో నిలిచిన న్యూజిలాండ్





సొంత గడ్డపై ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. లార్డ్స్‌లో ఘన విజయంతో జోరు మీదున్న ఆ జట్టుకు న్యూజిలాండ్ బిగ్ షాకిచ్చింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో మ్యాట్ హెన్రీ (5-80-6-29) పేస్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు తోకముడిచారు. తొలి ఇన్నింగ్స్‌లోనే దెబ్బ కొట్టిన హెన్రీ రెండో ఇన్నింగ్స్‌లోనూ చెలరేగడంతో ఆతిథ్య జట్టు చతికిలపడింది. జో రూట్(77) పోరాడినా.. జోర్డాన్ కాక్స్ చివరి వికెట్‌గా వెనుదిరిగడంతో 253 పరుగుల తేడాతో గెలుపొందిన కివీస్ 1-1తో సిరీస్ సమంచేసింది.కెన్నింగ్టన్ ఓవల్‌లో న్యూజిలాండ్ పంజా విసిరింది. లార్డ్స్‌లో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకుంటూ ఇంగ్లండ్‌పై భారీ విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆతిథ్య జట్టును కూల్చిన మ్యాట్ హెన్రీ కివీస్‌కు చిరస్మరణీయ విక్టరీ అందించాడు. అంతేకాదు దివంగత షేన్ వార్న్ అనంతరం ఓవల్‌లో పది వికెట్లు తీసిన బౌలర్‌గా ఈ పొడగరి పేసర్ రికార్డుకెక్కాడు.291 పరుగులకేసుదీర్ఘ ఫార్మాట్‌లో నిలకడ తప్పితే ఓటమి ఖాయం అని ఇంగ్లండ్ నిరూపించింది. రెండో టెస్టులో న్యూజిలాండ్‌కు కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో గ్లెన్ ఫిలిప్స్(100) శతకంతో భారీ స్కోర్ కొట్టిన న్యూజిలాండ్.. మ్యాట్ హెన్రీ (5-80) విజృంభణతో ఇంగ్లండ్‌ను 291 పరుగులకే ఆలౌట్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో హెన్రీ నికోలస్(121) సెంచరీతో కదం తొక్కగా కివీస్ 362 పరుగులతో ఆతిథ్య జట్టుకు సవాల్ విసిరింది.భారీ ఛేదనలో హెన్రీ(6-29) చెలరేగడంతో రూట్ సేన తట్టుకోలేకపోయింది. జట్టును ఆదుకునేందుకు హ్యారీ బ్రూక్(58), రూట్ ఎంత ప్రయత్నించినా.. మిగతావారు నిలబడలేదు. ఫలితంగా.. ఇంగ్లండ్‌కు 253 పరుగల ఓటమి తప్పలేదు. నిర్ణయాత్మకమైన మూడో టెస్టు జూన్ 25న నాటింగ్‌హమ్‌లో జరుగనుంది.

# 33 మ్యాచుల్లోనే వంద గోల్స్
## 68 ఏళ్ల రికార్డు బద్ధలైందిగా




రి ఫుట్‌బాల్ అభిమానులను అలరిస్తున్న ఫిఫా వరల్డ్‌కప్ 2026లో రికార్డులు బద్ధలవుతున్నాయి. కెనడా, అమెరికా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో గోల్స్ వర్షం కురుస్తోంది. లీగ్ దశలోనే చూస్తుండగానే 100 గోల్స్ నమోదయ్యాయి. సాకర్ పండుగ చరిత్రలో 68 ఏళ్ల రికార్డును తడిపేస్తూ... కేవలం 33 మ్యాచుల్లోనే వంద రికార్డులు కొట్టేశారు ఆటగాళ్లు.ఫిఫా వరల్డ్ కప్ 2026లో ఆటగాళ్లు పోటాపోటీగా గోల్స్ కొడుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా 33 మ్యాచుల్లోనే వంద సార్లు బంతి గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లింది. మెక్సికో ఆటగాడు జులియన్ క్వినోన్స్ జూన్ 12న దక్షిణాఫ్రికాపై ఈ సీజన్‌లో మొదటి గోల్ సాధించాడు.ఆపై అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ అల్జీరియాపై హ్యాట్రిక్ గోల్స్‌తో అదరహో అనిపించాడు. నెదర్లాండ్స్ స్టార్ కాడీ గక్పో స్వీడన్‌పై చేసిన మూడో గోల్ ఈ ఎడిషన్‌లో వందో గోల్. 1982లో 20214లోనూ 36 మ్యాచుల్లో వంద గోల్స్ సాధ్యమయ్యాయి. ఇక 1978, 1994లో సెంచరీ గోల్‌కు 38 మ్యాచ్‌లు పట్టింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆల్‌టైమ్ రికార్డు 1954 ఎడిషన్‌కు చెందుతుంది. స్విట్జర్‌లాండ్ ఆతిథ్యమిచ్చిన ఆ టోర్నీలో జర్మనీ విజేతగా నిలవగా.. 20 మ్యాచుల్లోనే వంద గోల్స్ నమోదయ్యాయి.

# చరిత్ర సృష్టించిన జపాన్ ఫిఫా 1000వ మ్యాచ్‌లో
## ట్యునీషియాను 4-0తో చిత్తుచేసిన సమురాయ్ టీమ్




ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్-ఎఫ్‌లో భాగంగా ఆదివారం మెక్సికోలోని మాంటెర్రే స్టేడియంలో జరిగిన చారిత్రాత్మక 1000వ వరల్డ్ కప్ మ్యాచ్‌లో జపాన్ జట్టు ట్యునీషియాను 4-0 తేడాతో చిత్తుచేసింది.మ్యాచ్ మొదలైన నాలుగో నిమిషంలోనే దాచి కమాడ క్లోజ్ రేంజ్ నుంచి గోల్ కొట్టి జపాన్‌కు శుభారంభం ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో జపాన్ తరపున నమోదైన అత్యంత వేగవంతమైన గోల్ ఇదే. ఆ తర్వాత 31వ నిమిషంలో స్టార్ ఫార్వర్డ్ అయాసే ఉయెడ ట్యునీషియా డిఫెన్స్‌ను చేదిస్తూ లో షాట్‌తో రెండో గోల్ సాధించాడు. రెండో అర్ధభాగంలో 69వ నిమిషంలో జున్యా ఇతో గోల్‌తో జపాన్ ఆధిక్యాన్ని 3-0కు పెంచాడు. 83వ నిమిషంలో మళ్లీ ఉయెడ హెడర్‌తో రెండో గోల్ కొట్టి మ్యాచ్‌కు హీరోగా నిలిచాడు. రెండు అద్భుత గోల్స్‌తో ఉయెడ మ్యాచ్‌ను జపాన్ వైపు తిప్పేశాడు. వరల్డ్ కప్ చరిత్రలో జపాన్‌కు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. ఈ భారీ గెలుపుతో జపాన్ 4 పాయింట్లతో గ్రూప్-ఎఫ్‌లో నెదర్లాండ్స్‌తో కలిసి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో రౌండ్ ఆఫ్ 32 అవకాశాలను జపాన్ మరింత మెరుగుపరుచుకుంది. వరుసగా రెండో ఓటమితో ట్యునీషియా టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించింది.

# తృటిలో సెంచరీ చేజార్చుకున్న
## వైభవ్ ఇండియా ఏ స్కోర్ (200/2



**హైదరాబాద్ :** ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శదంబుల్లా వేదికగా శ్రీలక-ఏతో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకరమైన బ్యాటింగ్ ప్రదర్శనతో ఇండియా -ూా పటిష్ట స్థితికి చేరుకుంది. 27 ఓవర్లలో 215 పరుగులు చేసింది. ఓపెనర్లు ఇద్దరు వైభవ్, ప్రియాన్ష్ అవుట్ అయ్యారు. తిలక్ వర్మ 55 బంతుల్లో (41), రుతురాజ్ గైక్వాడ్ 49 బంతుల్లో (31) పరుగులతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నారు. అంతకు ముందుకు ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ కేవలం 11 బంతుల్లోనే అర్ధశతకం (50) పూర్తి చేశాడు.దీంతో వైభవ్ లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. 4, 4, 4, 6, 6, 6 వరుస బౌండరీలతో లంక బౌలర్లను ఊచకోత కోశాడు. షిరాజ్ ఓవర్లో 3 సిక్స్‌లు, 2 ఫోర్లుతో ఏకంగా 26 పరుగులు పిండుకున్నాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ తృటిలో సెంచరీ మిస్సయాడు. కేవలం 29 బంతుల్లో (10 ఫోర్లు, 8 సిక్సర్లు) 94 పరుగులు చేసి సహాన్ బౌలింగ్‌లో వియస్కాంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి చ్చిన తిలక్, గైక్వాడ్ నిలడగా ఆడుతున్నారు.

# ఫైనల్లో శివమెత్తిన వైభవ్
## శ్రీలంక ఏ ముందు భారీ లక్ష్యం



ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో భారత ఏ జట్టు కొండంత స్కోర్ కొట్టింది. శ్రీలంక బౌలర్లను భయపెడుతూ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) మెరుపు అర్ధ శతకంతో విజృంభించగా.. కెప్టెన్ తిలక్ వర్మ(67) దంచేశాడు. పవర్ ప్లేలోనే వైభవ్ ఊచకోత చూసితే.. అలవోకగా టీమిండియా నాలుగొందలు కొడుతుందనిపించింది. కానీ, మిడిలార్డర్ వైఫల్యం, డెత్ ఓవర్లలో భారత ఆటగాళ్లను లంక పేసర్లు గొప్పగా కట్టడి చేశారు. దాంతో, ప్రత్యర్థికి 378 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.ఐపీఎల్ 19వ సీజన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ సూర్యవంశీ(94) ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో శివమెత్తాడు. శ్రీలంక ఏ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించిన వైభవ్.. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి, స్టాండ్స్‌లోకి పంపాడు. అతడి విధ్వంసంతో స్కోర్ రాకెట్ వేగంతో పరుగెత్తింది. గత మ్యాచ్ గొడవను మనసులో పెట్టుకున్నాడేమో లంక బౌలర్లను ఉతికారేసిన ఈ చిచ్చరపిడుగు.. కేవలం 11 బంతుల్లోనే అర్ధ శతకంతో చెలరేగాడు.ఆపైనా.. అదే ఊపును కొనసాగిస్తూ ప్రియాన్ ఆర్య(39)తో కలిసి స్కోర్ బోర్డును ఉరికించాడు. 29 బంతుల్లోనే సెంచరీ కొట్టేస్తాడనుకున్న వైభవ్ పెద్ద షాట్‌కు యత్నించి ఔటయ్యాడు. ఆ తర్వాత.. తిలక్ వర్మ(67), రుతురాజ్ గైక్వాడ్(40)లు దంచేశారు. కానీ, మిడిల్ ఓవర్లలో లంక బౌలర్లు వరసగా వికెట్లు తీసి స్కోర్ వేగానికి బ్రేకులు వేశారు. కుమార్ కుషగ్ర(39), ఆఖర్లో అనుకుల్ రాయ్(39) మెరుపులతో భారత ఏ జట్టు 9 వికెట్ల నష్టానికి 377 పరుగులతో లంకకు సవాల్ విసిరింది.

# వైభవ్ సూర్యవంశీ ఊచకోత
## 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ



భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ శ్రీలంక జట్టుపై ఈ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో దంబుల్లా వేదికగా జరుగుతున్న వన్డే మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక ఇండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించి ంది.ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ కేవలం 11 బంతుల్లోనే అర్ధశతకం (50) పూర్తి చేశాడు. దీంతో వైభవ్ లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. 4, 4, 4, 6, 6, 6 వరుస బౌండరీలతో లంక బౌలర్లను ఊచకోత కోశాడు.

# ఇరాన్ హెచ్చరికలు బేఖాతరు
## రవాణా ఆంక్షల్ని సడలించని అమెరికా



ఫిఫా వరల్డ్‌కప్‌లో ఇరాన్ జట్టుపై విధించిన రవాణా ఆంక్షలపై అమెరికా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. తమపై చూపిస్తున్న వివక్షను ఫిఫా దృష్టికి తీసుకెళ్తామని ఇరాన్ హెచ్చరించినా కూడా యూఎస్ఏ అధికారులు మాత్రం యూ టర్న్‌కు అవకాశమే లేదంటున్నారు. వైట్ హౌస్ టాస్క్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంద్రూ గిలియనిమాట్లాడుతూ.. ఇరాన్‌పై ఆంక్షలను సమర్ధించుకున్నాడు. ఆ జట్టుకు లాజిస్టిక్ కష్టాలను తప్పించాలనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించాడు.వరల్డ్‌కప్‌లో ఇరాన్ జట్టు తమ మ్యాచ్ అనంతరం అమెరికా వీడాలని అధికారులు ఆదేశించిన విషయం తెలిసిందే. మెగా టోర్నీలో తమపై తీవ్రంగా వివక్ష చూపిస్తున్నారని ఇరాన్ కోచ్, కెప్టెన్ వాపోయారు. అమెరికా అధికారుల తీరుపై ఫిఫా యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు కూడా. అయినా సరే అమెరికా మాత్రం తమ నిర్ణయం సరైందేనని అంటోంది.ఫిఫా వరల్డ్ కప్ పోటీలకు వైట్ హౌస్ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంద్రూ గిలియని ఇరాన్‌పై ఆంక్షలు కొనసాగుతాయని తేల్చేశాడు. 'ఇరాన్‌పై ఆంక్షల విషయాన్ని సమీక్షిస్తున్నాం. ఆదివారం ఆ జట్టు చివరి లీగ్ మ్యాచ్‌కు లాజిస్టిక్ రవాణాపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి పరిస్థితి బాగానే ఉంది. మా వద్ద ఓ ప్లాన్ ఉంది. రేపు మధ్యాహ్నం బెల్జియంతో మ్యాచ్ అవ్వగానే ఇరాన్ బృందాన్ని అమెరికా అవతలకు తరలిస్తాం. 27 నిమిషాల్లో మెక్సికోలోని ఆ జట్టు శిక్షణ శిబిరం టిజువానాకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. టక్సాన్ నుంచి టిజువానాకు ఇరాన్ శిక్షణ కేంద్రాన్ని మార్చాడం మంచి నిర్ణయమే. ఇరాన్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అందరికీ వీసాలు మంజూరు చేశాం. అయితే.. కొందరు మ్యాచ్ అధికా రులకు వీసా అందలేదు. వారిపై కొన్ని ఆరో పణల కారణంగానే అమెరికాలోకి అను మతించలేదు. ఇలా.. మేము ఇరాన్ జట్టు విషయంలో సమతూకాన్ని పాటిస్తున్నాం' అని ఆంద్రూ పేర్కొన్నాడు.


# యశస్వీపై వేటు ఇంగ్లండ్ పర్యటనకు
## రానా రాహుల్ గుర్నూర్



వన్డే ప్రపంచకప్ 2027 కోసం భారత జట్టు కూర్పుపై కసరత్తు చేస్తున్న సెలెక్టర్లు అనుభవానికి పెద్ద పీట వేశారు. ఇంగ్లండ్ పర్యటన కోసం సీనియర్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మలను ఎంపిక చేశారు. అఫ్గనిస్థాన్‌పై చెపాక్ వన్డేలో శతకంతో మెరిసిన యశస్వీ జైస్వాల్‌ను మాత్రం పక్కన పెట్టేశారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్ల బృందం ఎంపిక చేసిన 15 మందిలో పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రానా, యువకెరటం గుర్నూర్ బ్రార్‌కు చోటు దక్కింది.స్వదేశంలో అఫ్గనిస్థాన్‌ను వైట్‌వాష్ చేసిన టీమిండియా వచ్చే నెలలో ఇంగ్లండ్ వెళ్లనుంది. అక్కడ వన్డే సిరీస్ కోసం ఆదివారం భారత సెలెక్టర్లు పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. శుభ్‌మన్ గిల్ సారథిగా, శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ప్రకటించిన స్క్వాడ్‌లో ఓపెనర్‌గా రోహిత్ శర్మను తీసుకున్నారు. గాయం నుంచి వేగంగా కోలు కుంటున్న విరాట్ కోహ్లీ స్క్వాడ్‌లోకి రాగా.. ఆల్ రౌండర్ విభాగంలో నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, హర్షిత్ రానాలు చోటు సంపా దించారు. వికెట్ కీపర్లుగా కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు.ఇక పేస్ దళం లో సీనియర్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ కొత్త బంతిని పంచుకోనున్నాడు. అఫ్గనిస్థాన్‌పై చివరి వన్డేలో ఐదు వికెట్లు తీసిన ప్రసిధ్‌పై, ఇదే సిరీస్‌లో 7 వికెట్లతో ఆకట్టు కున్న గుర్నూర్ బ్రార్ సైతం ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికయ్యారు. జూలై 14 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరుగనుంది.

**భారత స్క్వాడ్ :** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్(), కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి, సింగసిధ్‌హర్షిత్ గుర్నూర్ బ్రార్.

# ఐవరీ కోస్ట్‌పై జర్మనీ సంచలన విజయం
## ఇంజూరీ టైమ్‌లో ఉందావ్ మెరుపు గోల్




ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్-ఇ మ్యాచ్‌లో జర్మనీ అద్భుతమైన పునరాగమనంతో 2-1 తేడాతో ఐవరీ కోస్ట్‌పై విజయం సాధించి నాకౌట్ దశకు దూసుకెళ్లింది. కెనడాలోని టొరంటో స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ ప్రారంభం నుంచి జర్మనీ ఆధిక్యం కోసం ప్రయత్నించినప్పటికీ, ఐవరీ కోస్ట్ గట్టి పోటీనిచ్చింది. దీంతో 30వ నిమిషంలో ఐవరీ కోస్ట్ కెప్టెన్ ఫ్రాంక్ కేసీ అద్భుతమైన గోల్ చేసి తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఇక జర్మనీ చేసిన కొన్ని ప్రయత్నాలను ఐవరీ కోస్ట్ డిఫెన్స్ మరియు గోల్‌కీపర్ సమర్థవంతంగా అడ్డుకున్నారు.అయితే రెండో సగంలో జర్మనీ కోచ్ జూలియన్ నాగెల్స్‌మన్ చేసిన మార్పులు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాయి. సబ్‌స్టి ట్యూట్‌గా బరిలోకి దిగిన డెనిజ్ ఉందావ్ జర్మనీకి రక్షకుడిగా నిలిచాడు. 68వ నిమి షంలో అమిరి అందించిన పాస్‌ను ఉందావ్ గోల్‌గా మలిచి స్కోరును 1-1తో సమం చేశాడు. మ్యాచ్ డ్రాగా ముగుస్తుందనుకున్న తరుణంలో, ఇంజూరీ టైమ్‌లో 94వ నిమిషంలో ఉందావ్ మరో సంచలన గోల్ కొట్టి జర్మనీకి 2-1తో అపురూప విజయాన్ని అందించాడు.ఈ మ్యాచ్‌లో జర్మనీ లెజెండరీ గోల్‌కీపర్ మాన్యుయెల్ నూయర్ వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన గోల్‌కీపర్‌గా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇది అతనికి 21వ వరల్డ్ కప్ మ్యాచ్. అలాగే డెనిజ్ ఉందావ్ 1990లో రోజర్ మిల్లా తర్వాత, ఒకే వరల్డ్ కప్‌లో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి ఐదు గోల్స్ భాగస్వామ్యాల్లో పాలుపంచుకున్న ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ విజయంతో గ్రూప్-ఇలో జర్మనీ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి 6 పాయింట్లతో తదుపరి రౌండ్‌కు అర్హత సాధించింది.

# 14 వేల పరుగుల క్లబ్‌లో జో రూట్ సచిన్ రికార్డుకు మరింత చేరువైన ఇంగ్లండ్ స్టార్




ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్టు క్రికెట్‌లో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో 14,000 టెస్టు పరుగుల మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలో రెండో క్రికెటర్‌గా నిలిచిన రూట్, ఇప్పుడు భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డుపై కన్నేశాడు. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగులు చేయడం ద్వారా రూట్ ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ఇప్పటికే టెస్టు క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన రూట్, ఇప్పుడు అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులుచేసినఆటగాడిగా భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ 15,921 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# 'టాక్సిక్'కు మోక్షం ఎట్టకేలకు విడుదల తేదీ ప్రకటన




రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న పాన్ వరల్డ్ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ అబిమానుల్లో ఉత్కంఠ రేపిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ 2026 ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని హీరో యష్ స్వయంగా తన సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒరిజినల్‌గా రూపొందుతోంది. యష్‌తో పాటు లేడీ సూపర్‌స్టార్ నయనతార, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశాల్ మిశ్రా సంగీతం అందిస్తున్నారు. అంతర్జాతీయ సంక్షోభం కారణాల వల్ల గతంలో 'టాక్సిక్' విడుదల వాయిదా పడుతూ వచ్చింది. అయితే అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో మేకర్స్ ఫైనల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్ ఉండటంతో సిని మాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ ట్యాగ్‌లైన్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. ఇక 'కేజీఎఫ్' సిరీస్ తర్వా త యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'టాక్సిక్'పై భారీ బజ్ నెలకొంది. గోటాబయ రాజపక్సే కాలంలో శ్రీలంకలో జరిగిన డ్రగ్ మాఫియా నేపథ్యంలో ఈ కథ సాగుతుందని టాక్. హాలీవుడ్ స్థాయి యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామాతో పాన్ వరల్డ్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు. ఆగస్టు 26, 2026న ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# 'బాహుబలి' తెరవెనుక కథజూన్ 26న నెట్‌ఫ్లిక్స్‌లో
## టార్చ్ బేరర్' డాక్యుమెంటరీ సిరీస్




ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' ఫ్రాంచైజీకి సంబంధించి మరో సంచలన అప్‌డేట్ వచ్చింది. 'బాహుబలి: ది టార్చ్ బేరర్' పేరుతో రూపొందిన డాక్యుసిరీస్ 2026 జూన్ 26 శుక్రవారం నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్'గా థియేటర్‌లో విజయం సాధించిన ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్న సమయంలో మేకర్స్ ఈ డాక్యుసిరీస్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'ది టార్చ్ బేరర్' అనేది సినిమా కాదని, బాహుబలి ప్రయాణం, తెరవెనుక జరిగిన సాహసాలు, ఈ ఫ్రాంచైజీ సృష్టించిన ప్రభావం, ప్రపంచ సినిమా వేదికపై తెలుగు సినిమా పతాకాన్ని రెపరెపలాడించిన తీరును వివరించే డాక్యుసిరీస్ అని తెలుస్తోంది.
దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి విజన్‌తో మొదలైన ఈ మహాయజ్ఞం ఎలా ఊపిరి పోసుకుంది, ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా, రమ్యకృష్ణ వంటి తారలు పాత్రల కోసం ఎలాంటి కష్టాలు పడ్డారు, వేల మంది టెక్నీషియన్ల శ్రమ, వీఎఫ్ఎక్స్ వర్క్, యుద్ధ సన్నివేశాల చిత్రీకరణ వెనుక ఉన్న కథలను ఈ డాక్యుసిరీస్‌లో చూపించనున్నారు. అంతే కాకుండా బాహుబలి విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా వచ్చిన రెస్పాన్స్, బాక్సాఫీస్ రికార్డులు, సాంస్కృతిక ప్రభావం వంటి అంశాలను కూడా ఇందులో పొందుపరిచినట్లు సమాచారం. ఈ ప్రకటనతో ప్రభాస్, రాజమౌళి అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. సోషల్ మీడియాలో 'జూన్ 26 కోసం వెయిటింగ్' అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. సినిమా కాకపోయినా, సినిమామించిన అనుభూతిని ఈ డాక్యుసిరీస్ ఇస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక 'బాహుబలి: ది ఎపిక్' కంబైన్డ్ వెర్షన్‌పై మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'మా ఇంటి బంగారం'
## రెండు రోజుల్లో రూ.25 కోట్లకు పైగా వసూళ్లు




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, సమంత నటన ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమా రెండు రోజుల్లోనే భారీ వసూళ్లను నమోదు చేసింది. మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.13.15 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రెండో రోజు దాదాపు రూ.15 కోట్ల వరకు గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే 'మా ఇంటి బంగారం' రూ.25 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను అందుకుని సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కూడా ఈ సినిమా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. తొలి రోజు రూ.5.35 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు మరింత జోరు చూపించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం రెండో రోజు రూ.7.50 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. దీంతో రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా రూ.12.85 కోట్ల నెట్, దాదాపు రూ.14.90 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆదివారం కావడంతో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'మా ఇంటి బంగారం' మంచి ప్రదర్శన కనబరుస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా బలమైన వసూళ్లు సాధిస్తోంది. ఆదివారం నాటికి 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలా జరిగితే సమంత కెరీర్‌లో మరో అరుదైన రికార్డు నమోదు కానుంది. ఇప్పటికే అమెరికా బాక్సాఫీస్ వద్ద 16 వన్ మిలియన్ డాలర్ సినిమాలతో అత్యధిక చిత్రాలు కలిగిన దక్షిణాది హీరోయిన్‌గా సమంత రికార్డు సృష్టించారు. 'మా ఇంటి బంగారం' కూడా ఆ జాబితాలో చేరితే 17వ మిలియన్ డాలర్ చిత్రంగా నిలవనుంది. సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తోన్న ఆదరణకు బుక్ మై షో టికెట్ బుకింగ్స్ కూడా నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికే ఐదు లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. మౌత్ టాక్‌తో సినిమా మరింత బలపడుతుండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. 'మా ఇంటి బంగారం'లో సమంత పోషించిన స్వర్ణ పాత్రకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నటనకు ప్రశంసలు వెల్లువె త్తుతున్నాయి.

### మా ఇంటి బంగారం'తో ఓవర్‌నైట్ స్టార్ ఎవరీ
### జూనియర్ సూర్యకాంతం మంజూష ముక్కవల్లి



సినీ పరిశ్రమలో ఎప్పుడు ఎవరి అదృష్టం ఎలా మారుతుందో చెప్పడం చాలా కష్టం. కొందరు సంవత్సరాల తరబడి అవకాశాల కోసం ఎదురుచూసినా గుర్తింపు దక్కదు. మరి కొందరికి ఒక్క సినిమా జీవితాన్ని మార్చేస్తుంది. ప్రస్తుతం అలాంటి అరుదైన విజయాన్ని అందుకున్న నటి మంజూష ముక్కవల్లి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారారు. 'మా ఇంటి బంగారం' చిత్రంలో కిరణ్మయి పాత్రతో మంజూష ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కథానాయిక సమంతకు అత్యంత సన్నిహిత స్నేహితురాలిగా కనిపించిన ఆమె, తన సహజమైన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కిరణ్మయి పాత్ర గురించి ప్రత్యేకంగా మాటాడుకోవడం విశేషం. సోషల్ మీడియాను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే వారికి మంజూష 'మంజు కుట్టిల్లు' పేరుతో సుపరిచితురాలు. ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షన్నర మందికి పైగా ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆమె వీడియోలకు వచ్చే ఆదరణ మాత్రం అంతకంటే ఎక్కువ. సాధారణ గ్లామర్ కంటెంట్‌కు దూరంగా ఉంటూ, విభిన్నమైన కాన్సెప్ట్‌లతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఆమె ప్రత్యేకత. ముఖ్యంగా సూర్యకాంతం, ఛాయాదేవి, నిర్మలమ్మ వంటి లెజెండరీ నటీమణుల హావభావాలు, డైలాగ్ డెలివరీని అద్భుతంగా అనుకరిస్తూ మంజూష చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతమైన ఆదరణ పొందాయి. అందుకే అభిమానులు ఆమెను ప్రేమగా 'జూనియర్ సూర్యకాంతం' అని పిలుస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన మంజూషకు చిన్నప్పటి నుంచే తెలుగు భాష, యాసపై మంచి పట్టు ఏర్పడింది. బీటెక్ పూర్తి చేసిన ఆమె, సాధారణంగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంచుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను పక్కనపెట్టి నటనపై ఉన్న ఆసక్తితో వినోద రంగంలో అడుగుపెట్టారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన మంజూషకు ఆమె కుటుంబ సభ్యుల నుంచి పూర్తి మద్దతు లభించింది. వెతుకుతున్న సమయంలో మంజూష సోషల్ మీడియా వీడియోలుఆమెదృష్టినిఆకర్షించాయి.

# సమంత ప్రెగ్నెంటా 'మా ఇంటి బంగారం'
## సక్సెస్‌లో వైరలవుతున్న సామ్ లుక్




స్టార్ హీరోయిన్ సమంత గర్భవతి అంటూ నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె నటించి, నిర్మించిన సరికొత్త చిత్రం 'మా ఇంటి బంగారం' థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతోంది. ఈ గ్రాండ్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సమంత తన భర్త, ప్రముఖ దర్శకుడు-నిర్మాత రాజ్ నిడిమోరు, మరియు చిత్ర యూనిట్‌తో కలిసి సక్సెస్ మీట్ మరి యు కేక్ కటింగ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. సక్సెస్ వేడుకల్లో సమంత క్యాజువల్ వైట్ టీషర్ట్, జీన్స్ ధరించి కనిపించారు. కొన్ని కెమెరా యాంగిల్స్ మరియు వీడియో క్లిప్స్‌లో ఆమెకు కొద్దిగా 'బేబీ బంప్' కనిపిస్తోందని నెటిజన్లు, అభిమానులు అంచనా వేస్తున్నారు. ఈ వార్తలపై మీడియా వర్గాల్లో భిన్నమైన కథనాలు వస్తున్నాయి. కొందరూ ఈ ప్రెగ్నెన్సీ వార్త నిజమేనని, ఈ ఏడాది డిసెంబర్ 2026లో డెలివరీ ఉండొచ్చని ధృవీకరించినట్లు సమాచారం. అయితే సమంత లేదా రాజ్ నిడిమోరు తమ సోషల్ మీడియా ద్వారా దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు సినిమా విడుదలకు ముందు ఈ దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అక్కడ విపరీతమైన జనం మధ్య సమంత ఇబ్బంది పడకుండా రాజ్ నిడిమోరు ఆమెను ఎంతో కేరింగ్‌గా, ప్రొటెక్టివ్‌గా దగ్గరకు తీసుకుని నడిపించడం కూడా ఈ ప్రెగ్నెన్సీ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది. మరోవైపు, బి.వి. నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై నిర్మించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజే ఈ సినిమా ఏకంగా రూ.13.15 కోట్ల గ్రాస్ వసూలు చేసి క్లీన్ బ్రేక్ ఈవెన్ స్టేటస్ అందుకుంది. పోస్ట్ పెట్టారు.

### నాకు పెళ్లి ఎందుకు కాలేదంటే నందిని రెడ్డి ఎమోషనల్ కామెంట్స్

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకురాలు నందిని రెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. కుటుంబ కథా చిత్రాలను హృద్యంగా తెరకెక్కించే దర్శకురాలిగా పేరొందిన ఆమె, తాజాగా 'మా ఇంటి బంగారం' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'అలా మొదలైంది' భారీ విజయాన్ని అందుకుంది. మొదటి సినిమాతోనే తన ప్రత్యేకమైన కథనం, భావోద్వేగాలను తెరపై చూపించే తీరు ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం 'జబర్దస్త్', 'కల్యాణ వైభోగమే', 'ఓ బేబీ' వంటి చిత్రాలతో టాలెంటెడ్ డైరెక్టర్‌గా గుర్తింపు పొందారు. ఇప్పుడు సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. జూన్ 19న విడుదలైన ఈ చిత్రం తొలి రోజే మంచి వసూళ్లు సాధించగా, రెండో రోజు కూడా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబడుతున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వైరల్ అవుతున్న ఓ పాత ఇంటర్వ్యూలో నందిని రెడ్డి తన వ్యక్తిగత అభిరుచులు, డ్రెస్సింగ్ స్టైల్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చిన్నప్పటి నుంచి నాకు ఉంగరాల జుట్టు ఉండేది.

# ఫాదర్స్ డే స్పెషల్ టాలీవుడ్‌లో నాన్న సెంటి
## మెంట్‌తో వచ్చిన ఎవర్‌గ్రీన్ సినిమాలు ఇవే




నాన్నంటే ఒక నమ్మకం, ఒక ధైర్యం, కుటుంబానికి కొండంత అండ. అమ్మ మనల్ని నవమాసాలు కడుపులో మోస్తే.. నాన్న జీవితాంతం తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాడు. అయితే వెండితెరపై కూడా నాన్న ప్రేమను, త్యాగాలను ఆవిష్కరించిన సినిమా లు టాలీవుడ్‌లో ఎన్నో వచ్చాయి. ఈ ఫాదర్స్ డే సందర్భంగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయిన కొన్ని అద్భుతమైన 'నాన్న' సినిమాలపై ఓ లుక్కేద్దాం.

**బొమ్మరిల్లు** తెలుగులో ఫాదర్ సెంటిమెంట్ అనగానే అందరికీ గుర్తొచ్చే మొదటి సినిమా 'బొమ్మ అరిల్లు'. కొడుకు బాగుండాలని ప్రతి విషయాన్ని తనే దగ్గరుండి చూసుకునే తండ్రిగా ప్రకాష్ రాజ్, తండ్రి మితిమీరిన ప్రేమ వల్ల తన వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నానని ఆవేదన చెందే కొడుకుగా సిద్ధార్థ్ నటన అద్భుతం. ఇప్ప టికీ సమాజంలో అతిగా కేర్ తీసుకునే తండ్రులను 'బొమ్మరిల్లు ఫాదర్' అని పిలుస్తుంటారంటే ఈ సినిమా ఇంపాక్ట్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

**నాన్నకు ప్రేమతో:** ఎన్టీఆర్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం తండ్రిపై కొడుకుకు ఉండే అమితమైన ప్రేమను చూపిస్తుంది. అంపశయ్యపై ఉన్న తన తండ్రి (రాజేంద్ర ప్రసాద్) ని మోసం చేసిన విలన్‌పై రివెంజ్ తీర్చుకుని, తండ్రి కోల్పోయిన గౌర వాన్ని, ఆఖరి కోరికను కొడుకు ఎలా నెరవే ర్చాడనేది ఈ సినిమా కథ. తండ్రికి కొడుకు ఇచ్చే నిజమైన బహుమతి ఏంటో ఈ చిత్రం చాటచెప్పింది.

**సన్ ఆఫ్ సత్యమూర్తి:**నాన్న బతికున్నప్పుడు ఆయన ఇచ్చిన ఆస్తుల కంటే.. ఆయన సంపాదించిన 'విలువలు', 'నమ్మకమే' ముఖ్యం అని నమ్మే కొడుకు కథ ఇది. అల్లు అర్జున్ హీరోగా, ప్రకాష్ రాజ్ తండ్రి పాత్రలో నటించిన ఈ చిత్రంలో తండ్రి బ్రాండ్‌కు ఎక్కడా మచ్చ పడకూడదని కొడుకు పడే తపన, కోట్ల ఆస్తిని కూడా వదులుకునే మనస్తత్వం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఆడువారి మాటలకు అర్థాలే వేరులే** ఇది చూసేందుకు లవ్ స్టోరీలా అనిపించినా.. ఇందులో తండ్రీకొడుకుల (కోట శ్రీనివాస రావు వెంకటేష్) మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ సినిమాకే హైలైట్. ఖాళీగా తిరుగుతున్న కొడుకును తండ్రి తిట్టడం వెనుక ఉన్న బాధను, కొడుకు ఉద్యోగం సాధించాక ఆ తండ్రి పడే ఆనందాన్ని చాలా సహజంగా చూపించారు. క్లైమాక్స్ సీన్స్ చూసి కన్నీళ్లు పెట్టుకోని ప్రేక్షకుడు ఉండడు.

**జెర్సీ:**నాని కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచిన 'జెర్సీ'.. కొడుకు కళ్లల్లో తను ఒక 'లూజర్' లా మిగిలిపోకూడదు, ఒక 'హీరో'గా నిలబడాలి అని తపించే ఓ తండ్రి కథ. 36 ఏళ్ల వయసులో కొడుకు అడిగిన ఇండియన్ జెర్సీ కొనివ్వడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా క్రికెట్ గ్రౌండ్‌లోకి దిగిన తండ్రి పాత్ర ప్రతి ఒక్కరి గుండెలను పిండేస్తుంది.

**డాడీ:**
మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ చిత్రం తండ్రీకూతుళ్ల అనుబంధానికి అద్దం పడుతుంది. తన కూతురి ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఒక తండ్రి పడే వేదన, పరితపించే మనస్తత్వాన్ని చిరంజీవి తన నటనతో అద్భుతంగా పండించారు.

**కొత్త బంగారు లోకం:**
దిల్ రాజు బ్యానర్‌లో వచ్చిన 'కొత్త బంగారు లోకం' యుక్తవయసు కొడుకు, తండ్రి మధ్య ఉండే అనుబంధాన్ని ఎంతో సహజంగా చూపించింది. కొడుకుకు అడుగడుగునా అండగా నిలిచే తండ్రి, ఆయన మరణం తర్వాతే తండ్రి విలువ తెలుసుకుని జీవితంలో స్థిరపడే కొడుకు కథ ఇది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వరుణ్ సందేశ్ హీరోగా నటించగా, ప్రకాష్ రాజ్ తండ్రి పాత్రలో జీవించారు. వీరిద్దరి మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ ఇప్పటికీ ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. యూత్‌కు తండ్రి ప్రేమ విలువ తెలిపిన సినిమాగా ఇది నిలిచిపోయింది.

**మనం**
అక్కినేని మూడు తరాల నటులు కలిసి నటించిన 'మనం' చిత్రంలో తండ్రి-కొడుకుల బంధాన్ని ఓ కొత్త కోణంలో చూపించారు. గత జన్మలో విడిపోయిన తల్లిదండ్రులను ఈ జన్మలో కలపాలని తపనపడే కొడుకు, అనుకోని ప్రమాదంలో మరణించిన అమ్మా నాన్నలు మళ్లీ జన్మలో సంతోషంగా బతకాలని ఆరాటపడే వృద్ధుడైన కొడుకు కథ ఇది. విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించిన ఈ కల్ట్ క్లాసిక్‌లో అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగచైతన్య, శ్రియా, సమంత కీలక పాత్రలు పోషించారు. తరాలకు అతీతమైన తండ్రి ప్రేమను చాటిన చిత్రమిది.

**సుస్వాగతం**
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా భీమినేని శ్రీనివాస్ తెరకెక్కించిన 'సుస్వాగతం' కూడా తండ్రీ కొడుకుల అనుబంధానికి అద్దం పటింది. కొడుకుకి ప్రతి విషయంలోనూ తోడుగా నిలిచే తండ్రి, అవసరమైతే ప్రేమ విషయంలోనూ స్నేహితుడిలా భావోద్వేగ మద్దతు ఇస్తాడనే కథాంశంతో సినిమా సాగుతుంది. ఇందులో రఘువరన్, పవన్ కళ్యాణ్ తమ నటనతో ప్రాణం పోశారు. తండ్రి మరణం తర్వాత వచ్చే 'ఆలయాన హారతిలో' పాట ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోయి, విన్న ప్రతిసారీ కన్నీళ్లు తెప్పిస్తుంది. ఇక ఈ సినిమాలు మాత్రమే కాదు చాలా సినిమాలు తెలుగులో తండ్రి ప్రేమను చాలా అందంగా చూపించాయి. మన నిజ జీవితంలోనూ నాన్నే మన మొదటి సూపర్ హీరో. ఈ ఫాదర్స్ డే రోజున మీ నాన్నతో కాసేపు సమయాన్ని గడిపి, ఆయనపై మీకున్న ప్రేమను పంచుకోండి. హ్యాపీ ఫాదర్స్ డే

# 'సింగ్ గీతం'కు ఫ్యామిలీ ఆఫర్ తెలంగాణ
## మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు




లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన 'సింగ్ గీతం' సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజి టివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083., EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com